03.05_Thur-Tharanam 1-8.qxd 5/2/2024 8:52 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**శుక్రవారం మే 03 ,2024**

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువుచైత్ర మాసం - బహళ పక్షంతిథి:దశమి రా8.28 వరకువారం:శుక్రవారం(భృగువాసరే )నక్షత్రం:శతభిషం రా9.34 వరకుయోగం:బ్రహ్మం మ12.02 వరకు కరణ%శీ%:వణిజ రా9.38 వరకుతదుపరి విష్టి రా8.28 వరకువర్జ్యం:ఉ5.50 - 7.21మరల తె3.31 - 5.01 దుర్ముహూర్తము:ఉ8.08 - 8.59మరల మ12.21 - 1.11అమృతకాలం:మ2.49 - 4.19రాహుకాలం:ఉ10.30 - 12.00యమగండ/కేతుకాలం:మ3.00 - 4.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 207 వైఎస్ఆర్/కడప శుక్రవారం 03 మే 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 207 YSR/KADAPA Friday 03 May 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## దిల్లీ ఎల్జీ కీలక నిర్ణయం.. మహిళా కమిషన్‌లో 223 మంది తొలగింపు

దిల్లీ: మే 02. (తరణం బ్యూరో)దేశ రాజధానిలో లెఫ్టినెంట్ గవర్నర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం మధ్య విభేదాలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. దిల్లీ మహిళా కమిషన్ లో 223 మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించారుఈ మేరకు ఎల్జీ కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. గత ఛైర్‌పర్సన్ స్వాతి మాలివాల్ నిబంధనలను ఉల్లంఘించి మరీ వీరిని నియమించారని అందులో ఆరోపించారు.''చట్ట ప్రకారం దిల్లీ మహిళా కమిషన్‌లో 40 పోస్టులను మాత్రమే కేటాయించారు. కానీ, మాజీ ఛైర్‌పర్సన్ స్వాతి మాలివాల్.. లెఫ్టినెంట్ గవర్నర్, ఆర్థిక శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే 223 కొత్త ఉద్యోగాలను సృష్టించారు. కాంట్రాక్టు ఉద్యోగుల కింద వీరిని నియమించుకున్నారు. అయితే, ఒప్పంద నియామకాలు చేపట్టేందుకు కమిషన్‌కు అధికారం లేదు. ఆర్థిక శాఖ అనుమతి లేకుండా ప్రభుత్వంపై అదనపు భారం మోపే నిర్ణయాలను కమిషన్ తీసుకోకూడదు" అని ఎల్జీ కార్యాలయం తన ఉత్తర్వుల్లో వెల్లడించింది.అలాగైతే హంతకులూ ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ప్రారంభిస్తారు! ఇక కమిషన్ సిబ్బంది వేతనాలు, భత్యాల పెంపు విషయంలోనూ మార్గదర్శకాలను ఉల్లంఘించారని దర్యాప్తులో గుర్తించినట్లు తెలిపింది. చట్ట విరుద్ధంగా విధుల్లోకి తీసుకున్న ఆ 223 మంది ఉద్యోగులను తక్షణమే తొలగిస్తున్నట్లు స్పష్టం చేసింది. దిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా 9 ఏళ్ల పాటు స్వాతి మాలివాల్ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ ఏడాది జనవరిలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆమెను రాజ్యసభకు నామినేట్ చేసింది. ఆ తర్వాత నుంచి కమిషన్ ఛైర్‌పర్సన్ పదవి ఖాళీగా

ఉంది.ఈ ఉత్తర్వులను స్వాతి మాలివాల్ సోషల్ మీడియా వేదికగా ఖండించారు. "ఒప్పంద ఉద్యోగులను తొలగిస్తే మహిళా కమిషన్‌ను మూసివేయాల్సిన పరిస్థితి ఉంటుంది. ఎంతో మంది త్యాగాల ఫలితంగా ఈ సంస్థను ఏర్పాటు చేసుకోగలిగాం. అలాంటి



కమిషన్‌కు సిబ్బందిని ఇచ్చి రక్షణ కల్పించాల్సింది పోయి.. దాన్ని సమూలంగా నాశనం చేయాలని చూస్తున్నారు. నేను బతికి ఉన్నంతవరకు అలా జరగనివ్వను. కావాలంటే నన్ను జైల్లో పెట్టండి.. మహిళలను వేధించొద్దు" అని ఆమె రాసుకొచ్చారు. కాగా.. గత కొన్ని రోజులుగా దిల్లీ ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ మధ్య పాలన విషయంలో విభేదాలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ వ్యవహారాలను ఎల్జీ ఆఫీస్ అడ్డుకుంటోందని ఆప్ సర్కారు ఆరోపించింది.

## లోక్‌సభ ఎన్నికలు.. తెలంగాణకు కాంగ్రెస్ ప్రత్యేక మ్యానిఫెస్టో



హైదరాబాద్: మే 02. (తరణం బ్యూరో)లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణకు ప్రత్యేక మ్యానిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేయనుంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి దీన్ని ఆవిష్కరించనున్నారు.కేంద్రంలో అధికారంలోకి వస్తే.. రాష్ట్రానికి ఏం చేస్తామనేదాన్ని ఆయన వెల్లడించనున్నారు. విభజన హామీల అమలు, ప్రత్యేక కారిడార్లు, ఇంటర్నేషనల్ స్కూళ్లు తదితర అంశాలకు ఇందులో చోటు కల్పించనున్నట్లు సమాచారం. ఇప్పటికే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ 'న్యాయ్ పత్ర' పేరుతో మ్యానిఫెస్టోను విడుదల చేసిన సంగతి తెలిసిందే

## రాహుల్‌ను ప్రధానిని చేయాలని పాక్ తహతహ:

### మోదీ ధ్వజం

గాంధీనగర్: మే 02. (తరణం బ్యూరో)కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై పాకిస్థాన్ మాజీ మంత్రి ప్రశంసలు కురిపించడం చర్చనీయాంశమైంది. దీనిపై భాజపా నేతలు తీవ్రంగా విమర్శలు గుప్పించారుతాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందిస్తూ.. హస్తం పార్టీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ యువరాజు కోసం పాక్ నేతలు ప్రార్థిస్తున్నారని ఆరోపించారు. వారి మధ్య బంధం తేటతెల్లమైందని అన్నారు.గుజరాత్‌లోని ఆనంద్ ప్రాంతంలో మోదీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై పాక్ ప్రశంసల అంశాన్ని ప్రస్తావించారు. "దేశంలో కాంగ్రెస్ నానాటికీ బలహీనపడుతోంది. ఇక్కడ ఆ పార్టీ అస్థిత్వాన్ని కోల్పోతుంటే.. అక్కడ పాకిస్థాన్ కన్నీళ్లు పెట్టుకుంటోంది. కాంగ్రెస్ యువరాజును (రాహుల్‌ను ఉద్దేశిస్తూ) భారత ప్రధానిని చేయాలని దాయాది తహతహలాడుతోంది. ఆ పార్టీ పాక్‌కు అభిమాని అని మనకు తెలుసు. ఇప్పుడు వారి మధ్య భాగస్వామ్యం పూర్తిగా బయటపడింది" అని మోదీ దుయ్యబట్టారు.ఖర్చు చూస్తే కళ్లు తిరగాల్సిందే.. ధన సునామీ దిశగా 2024 ఎన్నికలు..!"భారత్‌లో బలహీన ప్రభుత్వం ఉండాలని మన శత్రువులు కోరుకుంటున్నారు. 26/11 ముంబయి దాడుల నాటి ప్రభుత్వం, 2014కు ముందున్న సర్కారు మళ్లీ అధికారంలోకి రావాలని ఆశపడుతున్నారు. అందుకే కాంగ్రెస్ కోసం పాక్ నేతలు ప్రార్థిస్తున్నారు" అని మోదీ మండిపడ్డారు.పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన ఫవాద్ హుస్సేన్ ఇటీవల తన సోషల్ మీడియా



ఖాతాలో రాహుల్ గురించి ఓ పోస్ట్ పెట్టారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత ప్రసంగించిన వీడియోను షేర్ చేసి.. 'రాహుల్ ఆన్ ఫైర్' అని రాసుకొచ్చారు. దీనిపై భాజపా నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. "పాక్ మాజీ ప్రధాని రాహుల్‌ను ప్రమోట్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆ దేశంలో పోటీ చేయాలనుకుంటోందా? మేనిఫెస్టో దగ్గర నుంచి ఈ ప్రశంసల వరకు హస్తానికి దాయాదితో ఉన్న స్నేహం మరింత స్పష్టమైంది" అని భాజపా ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ విమర్శించారు.

## ఐదేళ్లలో జగన్ అవినీతి రూ.8 లక్షల కోట్లు:

### తెదేపా నేత పట్టాభిరామ్



అమరావతి: మే 02. (తరణం బ్యూరో) ఐదేళ్లలో వైఎస్ జగన్ రూ.8 లక్షల కోట్ల అవినీతి చేశారని తెదేపా నేత కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో భాజపా, జనసేన నేతలతో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.అవినీతికి అడ్డుకట్ట వేస్తే సంక్షేమ కార్యక్రమాలన్నీ అమలు చేయవచ్చన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతిని అరికట్టి.. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతామని తెలిపారు. కూటమి మ్యానిఫెస్టోలోని ప్రతి పథకాన్నీ అమలు చేస్తామన్నారు. చిల్లర రాజకీయాలు చేయడంలో జగన్ ముఠా సిద్ధహస్తులు: లంకా దినకర్‌భాజపా మ్యానిఫెస్టో ప్రజల జాతీయ ఆకాంక్షలను.. తెదేపా, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేరుస్తాయని భాజపా నేత లంకా దినకర్ అన్నారు. "భాజపా జాతీయ శక్తి.. తెదేపా-జనసేన ప్రాంతీయ శక్తి. రెండు శక్తుల కలయిక.. దేశ, రాష్ట్ర అభివృద్ధికి మహాశక్తి. మోదీ గ్యారంటీ.. బాబు ష్యూరిటీ.. పవన్ పాపులారిటీ.. ఎన్డీయే విక్టరీ. వికసిత్ భారత్.. వికసిత్ ఆంధ్రా మా స్ఫూర్తి. దేశం, రాష్ట్రం రెండు కూడా సర్వతోముఖాభివృద్ధి సాధించాలి. తెదేపా-జనసేన మ్యానిఫెస్టో విడుదలకు భాజపా నేతలు హాజరయ్యారు. చిల్లర రాజకీయాలు చేయడంలో జగన్ ముఠా సిద్ధహస్తులు. శ్మశానంలో శిలాఫలకాపై కూడా బొమ్మలు వేసుకోవాలనే మానసిక స్థితికి సీఎం దిగజారిపోయారు" అని విమర్శించారు

## వారే అమెరికా ఆర్థిక వ్యవస్థ బలం:

### బైడెన్

వాషింగ్టన్: మే 02. (తరణం బ్యూరో)అమెరికా ఆర్థిక వ్యవస్థ బలపడడంలో విదేశాల నుంచి వస్తున్న వలసదారులది ముఖ్య పాత్ర అని అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు.వలసవిధానాన్ని ప్రోత్సహించని దేశాల్లో వృద్ధి నెమ్మదిగా సాగుతోందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం తన మద్దతుదారులను

ఉద్దేశించి ప్రసంగించారు.చైనా, జపాన్, భారత్ వంటి దేశాలు వలసదారులను ఆహ్వానించే విషయంలో వెనకబడ్డాయని బైడెన్ అభిప్రాయపడ్డారు. అందుకే ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అమెరికా ఎప్పుడూ విదేశీయులను సాదరంగా ఆహ్వానిస్తుందని చెప్పారు. ఆసియా అమెరికన్లు సహా అక్కడ స్థిరపడ్డ విదేశీ కమ్యూనిటీలు ఏర్పాటు చేసిన విరాళాల సేకరణ కార్యక్రమంలో బైడెన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.2024లో వార్షిక ప్రాతిపదికన అనేక దేశాల వృద్ధి కుంటుపడుతుందని 'అంతర్జాతీయ ద్రవ్య నిధి గత నెల విడుదల చేసిన ఓ నివేదికలో అంచనా వేసింది. జపాన్ 0.9 శాతం, భారత్ 6.8 శాతం చొప్పున వృద్ధిని నమోదు చేస్తాయని తెలిపింది. అమెరికా మాత్రం 2023లో 2.5 శాతం వృద్ధిని నమోదు చేయగా.. 2024లో అది 2.7 శాతానికి పెరుగుతుందని అంచనా వేసింది. విదేశాల నుంచి వస్తున్న వలసదారుల వల్ల దేశ శ్రామిక శక్తి



పెరగడమే అందుకు దోహదం చేస్తున్నట్లు పలువురు ఆర్థికవేత్తలు విశ్లేషించారు.రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో తన ప్రత్యర్థి అయిన డొనాల్డ్ ట్రంప్‌ను వలసదారుల వ్యతిరేకిగా బైడెన్ అభివర్ణించారు. చైనా, రష్యాలను ఎదుర్కోవడానికి జపాన్, భారత్ వంటి దేశాలతో బంధాన్ని మరింత బలపర్చేందుకు తాను కృషి చేస్తున్నట్లు వివరించారు.

## నేడు అరకు,అనకాపల్లిలో కేంద్ర మంత్రి గడ్కరీ ప్రచారం



(విశాఖపట్నం.మే02,తరణం ప్రతినిధి)విశాఖ ఎయిర్ పోర్టుకు శుక్రవారం ఉదయం 10:45కు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రానున్నారు.అరకు పార్లమెంటు పరిధిలోని సుందరనారాయణపురం హెలికాప్టర్లో వెళ్ళనున్నారు. ఉదయం 11:30కు అరుకు పార్లమెంటు బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం విశాఖకు హెలికాప్టర్లో చేరుకుని, సాయంత్రం 4:30కి అనకాపల్లి పార్లమెంటు పరిధిలో బహిరంగ సభలో నితిన్ గడ్కరీ పాల్గొంటారు. సాయంత్రం 6:15కు విశాఖ నుంచి బయలుదేరి నాగపూర్ వెళ్తారు.

03.05_Thur-Tharanam 1-8.qxd 5/2/2024 8:52 PM Page 2



# సీఎం జగన్ తోనే రాష్ట్ర అభివృద్ధి

## యూత్ లీడర్ పోలా సాయి వైభవ్ రెడ్డి



రాజంపేట.మే. 2(తరణం(ప్రతినిధి)వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం అయితేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని వైసీపీ యూత్ విభాగం నాయకులు పోలా సాయి వైభవ్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకే పాటి అమర్నాథ రెడ్డిని, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.గురువారం రాజంపేట మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను చూపిస్తూ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఓటర్లను ఓట్లు అడగడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆయన అభిమానులు ,కార్యకర్తలు ,యువకులు పాల్గొన్నారు.

# డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాకవి శ్రీ శ్రీ జయంతి వేడుకలు



(విశాఖపట్నం.మే02, తరణం ప్రతినిధి)డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి విశాఖపట్నం నందు గురువారం మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు జయంతి వేడుకలు తెలుగు విభాగం మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి శ్రీ శ్రీ శ్రామిక పీడిత వర్గాల శ్రేయభివృద్ధికి పక్షపాతంగా తన కవిత్వాన్ని రాశాడని సామ్యవాద స్థాపన లక్ష్యంగా చేసుకొని కవిత్వం రాశాడని ఆయన ప్రత్యేక వాద కవిత్వం తెలుగు సాహిత్యాన్ని మలుపుతిప్పిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయ్ బాబు కొనియాడారు.దేశ చరిత్రలు భిక్షు వర్సియసీ కవితా ఓ కవితా జయభేరి మొదలగు మహాప్రస్థానం నందులి కవిత ఖండితులను ప్రవచించి శ్రీశ్రీ కవిత మహత్యాన్ని సభికులకు వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ కుసుమ కుమారి డాక్టర్ శారద డాక్టర్ పి గోపాల్ నాయుడు జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ బి లక్ష్మి ఈ ఉమామహేశ్వరరావు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు విరివిగా పాల్గొన్నారు.

# టిడిపి వీడి వైసీపీలో చేరిన ఉస్మాన్ నగర్ యువకులు



రాజంపేట.మే.2 (తరణం ప్రతినిధి)ఉస్మాన్ నగర్ లో మస్తాన్ వల్లి ఆధ్వర్యంలో రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి సోదరుడు, వైకాపా రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరిన 60 కుటుంబాలు.ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పాలన చూసి తాను మళ్ళీ ముఖ్యమంత్రి అయితే ఇంకా ఎక్కువ సంక్షేమ పాలన అందచేసేవిధంగా పొందుపరిచిన మేనిఫెస్టో చూసి, అదేవిదంగా రాజంపేట నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడవాలి అంటే అది కేవలం ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వలనే సాధ్యం అవుతుంది అని నమ్మి గురువారం తెలుగుదేశం పార్టీ నుంచి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో దాదాపుగా 60 కుటుంబాలకి చెందిన వారు చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీలర్ సుబ్బారామిరెడ్డి, సనీశెట్టిన వీన్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ లు పెంచలయ్య నాయుడు, న్యామతుళ్ళ, కో ఆప్షన్ మెంబెర్, సాయి వైభవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం సిబ్బంది ఉన్న అవ్వ తాతలకు తప్పని పెన్షన్ కష్టాలు

## ..వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళి

(అనకాపల్లి.మే02,తరణం (ప్రతినిధి)స్థానిక 80,వ వార్డులో ఉన్న పాత 23వ వార్డు 229 బూత్ పల్లపు వీధి,దాడి వారి వీధి,దాసరిగడ్డ రోడ్,దుడ్డు వీధీ,విల్లూరి జోగినాయుడు గారి వీధిలో తెలుగుదేశం జనసేన,బిజెపి బలపరిచిన కూటమి అభ్యర్థులు కొణతాల రామకృష్ణ సీఎం రమేష్ గెలుపు కొరకు ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు పెన్షన్ లబ్ధిదారులందరూ పెన్షన్లు తమకు ఇంకా రాలేదని కావాలనే మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఇంటికి దగ్గరలో ఉన్న సచివాలయాలకు ఎండలో వెళ్లలేమని వేడుకుంటే బ్యాంకులకు వెళ్లి మీ పాట్లు మీరు పడండి అని పెన్షన్ లబ్ధిదారులను ఇబ్బందికి గురి చేయడం పట్ల ప్రభుత్వం తీరుపై 23వ వార్డు అధ్యక్షులు మురళి మండిపడ్డారు.ఇంటింటికి నగదు అందజేసేందుకు ఇసరిపడినంత సిబ్బంది ఉన్నా..కేవలం వాలంటీర్లు లేకపోవడం వల్లనే ఇళ్ల వద్ద నగదు ఇవ్వలేకపోతున్నామని అసత్యాలు చెప్పడంపై మురళి ఆవేదన వ్యక్తం చేశారు.బుద్ధ శ్రీను మాట్లాడుతూ..మే 1 నుంచి పింఛన్ నగదు పంపిణీ ప్రారంభిస్తే సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందితో కేవలం రెండు రోజుల్లోనే ఇంటింటికీ అందించవచ్చని శ్రీను అన్నారు. జనసేన నాయకులు కెమ్ నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గ వర్గం మొత్తం మీద 33,796 పింఛన్లు ఉండగా కేవలం సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందే 560 మంది ఉన్నారని ఒక్కో ఉద్యోగిపై 60 మందికి పింఛన్లు పంపిణీ చేసే బాధ్యత పడుతుందని ఒక వేళ రోజులో పూర్తి చేయని పక్షంలో రెండు రోజుల్లో ఈ బాధ్యతను నిర్వర్తిస్తే రోజుకు 30 పింఛన్లు అందించవచ్చని నాయుడు అన్నారు.జనసేన నాయకులు రాముడు మాట్లాడుతూ కేవలం ఎన్నికలలో లబ్ధి పొందడం కోసమే లేనిపోని కుయుక్తులతో అవ్వ తాతలతో ఆడుకుంటున్నాడని నువ్వు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఈ



ఎన్నికల్లో నీకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని నీ జగన్నాటకాలన్నీ అవ్వ తాతలు వికలాంగులు గమనిస్తున్నారని రాముడు అన్నారు.బిజెపి నాయకులు సంతోష్ మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికలలో చక్కని తీర్పుతో కూటమికి ఇవ్వబోతున్నారని నీకు బాయ్ బాయ్ చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని సంతోష్ అన్నారు.ఈ కార్యక్రమంలో బుద్ధ ఈశ్వరరావు ఆడారి జగన్నాథరావు బుద్ధ జోగినాయుడు కర్రి శివ సూరిశెట్టి శివ పెంటకోట గణేష్ పోలమరశెట్టి వేణు కొణతాల బుజ్జి పోలమర శెట్టి రమణ బుద్ధ విశ్వనాథం,పెంటకోట ఆనంద్, కొణతాల సంతోష్, మద్దాల నాగ శివ నారాయణ పొలిమేర రామకృష్ణ ఆడారి వెంకట్రావు బొడ్డేడ నూకరాజు కర్రి అప్పారావు టైలర్ శ్రీను కిషోర్ పాల్గొన్నారు.

# టీడీపీ వస్తే...20 లక్షల ఉద్యోగాలు

## మొదటి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే..

## మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె సింధూర

నెల్లూరు మే 01(తరణం బ్యూరో )తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతీ యువకులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలుకల్పించడంతోపాటు..సీఎంగా చంద్రబాబునాయుడు మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే చేస్తారని..యువతకు నారా లోకేష్ హామీ ఇచ్చారని..మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె సింధూర పొంగూరు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా...ఆమె నెల్లూరు నగరం 45 డివిజన్ మినీ బైపాస్ భారత్ పెట్రోల్ బంక్ ఆపోజిట్ తదితర ప్రాంతాల్లో..ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా సింధూరకి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికెళ్లి 2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివృద్ధిని తెలియజేశారు. అదే విధంగా చంద్రబాబు విడుదల చేసిన టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకి వివరించారు. మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి... నారాయణను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు.అనంతరం డాక్టర్ సింధూర పొంగూరుమీడియాతోమాట్లాడుతూ..టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నెల్లూరులో యువతీ యువకులు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫస్ట్ సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెడుతామని...అదే విధంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గవర్నమెంట్ ఫాం చేసిన మొదటి వంద రోజుల్లోనే స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ని డిక్లర్ చేస్తానన్నారు. ఇవన్నీ కూడా ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకేనన్నారు. వైసీపీ ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్, ఎంప్లాయిమెంట్ ఈ రెండింట్లో ఇండియాలోనే...మన రాష్ట్రం చివరి స్థానంలో ఉండడం నిజంగా దురదృష్టకరమన్నారు. ఏదో ఒక విధంగా ప్రజల్ని



ఇబ్బందులకు గురి చేస్తున్నారే తప్ప...వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడం కానీ...సంక్షేమ పథకాలు అందించడం కానీ ఇలాంటివి ఈ ప్రభుత్వం చేయడం లేదని మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సెట్ చేసి...అనేక పరిశ్రమల్ని మన రాష్ట్రానికి తీసుకువచ్చి...యువతీ యువకులకు అండగా

ఉండాలన్నదే చంద్రబాబు, లోకేష్, నారాయణ ప్రధాన లక్ష్యమన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక...పెద్ద పెద్ద కంపెనీలనే మన రాష్ట్రంనుంచితరిమిమేసిందన్నారు. గత ఐదేళ్లుగా ఉద్యోగస్తులందరికి జీతాలుసక్రమంగాఇవ్వకపోగా...బెనిఫిట్స్ ను పెండింగ్ పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగస్తులందరూ బాగుండాలన్న ఉద్దేశంతోనే టీడీపీ మేనిఫెస్టోలో...ప్రతీ నెలా 1వతేదే జీతాలు అందచేస్తామని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. అదే విధంగా గ్రీన్స్ ట్యాక్స్, చెత్త పన్నులను అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని చంద్రబాబు చెప్పారన్నారు. నిరుపేదలందరూ ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతోనే చంద్రబాబునాయుడు టీడీపీ మేనిఫెస్టోను రూపొందించారన్నారు. ప్రజలందరూ మే 13న సైకిల్ గుర్తుపై ఓటేసి...నాన్నని ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని సింధూర కోరారు.

# టిడిపిలో చేరిన అత్తిరాల ఆలయ మాజీ చైర్మన్ పూల నరసింహులు

రాజంపేట.మే.2 (తరణం ప్రతినిధి) రాజంపేట మండలం అత్తిరాల గ్రామానికి చెందిన పూల నరసింహులు వైసిపిని వీడి టిడిపిలో చేయడం జరిగింది. అత్తిరాల గ్రామానికి చెందిన కామాక్షి తేతేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ పూల నరసింహులు గురువారం రాజంపేట అసెంబ్లీ కూటమి టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సుగవాసి బాలసుబ్రమణ్యం పూల నర్సింహులు కండువా వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కడప తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యులు టింబర్ డిపో శ్రీనివాసులు , టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పాలిశెట్టి హరిప్రసాద్ , కడప మాజీ కార్పొరేటర్ బంటి బాబు , తొగురుపేట మాజీ సర్పంచ్ అరుణాచలం ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింద ని అత్తిరాల ఆలయ మాజీ చైర్మన్ పూల నరసింహులు మీడియాకు తెలిపారు. తనతోపాటు పూల బద్రి, పూల బాలాజీ, పూల రామయ్య, పూల సుబ్బ రాయుడు కూడా వైసీపీని వీడి టిడిపిలో చేరడం



జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అత్తిరాల స్పీడ్ సుబ్రహ్మణ్యం నాయుడు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా విధులు నిర్వర్తించాలి

## క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## పోలీస్ అధికారులకు, సిబ్బందికి కార్యాచరణ ప్రణాళికపై దిశానిర్దేశం

## జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్

కడప మే2 (తరణం క్రైమ్ రిపోర్టర్) సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులు, సిబ్బంది ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశించారు. గురువారం బద్వేలు ఆర్డీవో కార్యాలయం మీటింగ్ హాలులో బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గ పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ క్రిటికల్(క్లిష్టతర / సమస్యా త్మక) పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదు తో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉ



ంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గ నోడల్ అధికారి, డి.టి.సి డి.ఎస్పీ రవికుమార్, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.రాజు, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ బి. రాజా ప్రభాకర్, సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

03.05_Thur-Tharanam 1-8.qxd 5/2/2024 8:52 PM Page 3



# ప్రతి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ..

### గూడూరు అభ్యర్థి మేరిగా మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి

నెల్లూరు మే 01(తరణం బ్యూరో )మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి వైకాపాను గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ కుమారుడు రేవంత్ చక్రవర్తి. కోరారు.గూడూరు రెండోపట్టణ పరిధిలోని 28వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. స్దానిక నాయకులు, కార్యకర్తలు రేవంత్ చక్రవర్తికి ఘన స్వాగతం పలికారు.గూడూరు రెండోపట్టణ పరిధిలోని 28వ వార్డులో వైకాపా అద్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈప్రచారంలో పాల్గొన్న వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తికిస్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారికి శాలువాలు కప్పిసత్కరించారు. ప్రతి ఇంటికి వెళ్ళి వైకాపా హయాంలో జరిగిన అభివృద్ధి ని ప్రజలకు వివరిస్తూకరపత్రాలు అందజేశారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రినిచేయాలని కోరారు. అనంతరం రేవంత్ చక్రవర్తి మాట్లాడుతూ... మే 13న జరిగే ఎన్నికల్లో రెండుఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా మురళి, ఎంపిగా గురుమూర్తిని గెలిపించాలనికోరారు.సంక్షేమ పథకాలు అందించిన జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఆయనవివరించారు.



ఇంకా మరికొందరు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అద్యకుడుబోమిడి శ్రీనివాసులు, నాయకులు నాశిన నాగులు, బాలు బోయిన రమేష్ , కోదండ రామయ్య,తాళ్ళూరు శ్రీనివాసులు, అజీజ్ ఖాన్,జహీల్, బాబు, సంధాని, సుప్రియ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ అంశంలో రికార్డు సృష్టించిన ఏపీ.




అమరావతి మే 2 (తరణం బ్యూరో) ఈనెల 5, 6, 7, 8, తేదీల్లో పనిచేసే జిల్లాల్లోనేతమ ఓటు హక్కువినియోగించుకునేలా ఈసీ ఏర్పాట్లు.దాదాపు 5 లక్షలకు పైగా ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు.4లక్షల 50 వేల మంది పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు.అంగన్వాడీలతోపాటు మరో 50 వేలమంది.

# సాయినాథ్ శర్మ అధ్వర్యంలో సీ కే దిన్నే మండలం లో 120 కుటుంబాలు వైసీపీ కి సంపూర్ణ మద్దతు

### వైసీపీ కి ఏకపక్షమైన సీతారామాపురం రవీంద్రారెడ్డి కి భారీ మెజారటీ మనందరి బాధ్యత సాయినాథ్ శర్మ పిలుపు సాయినాథ్ శర్మ కు ఘన స్వాగతం



కమలాపురం, మే 2(తరణం విలేఖరి)చింతకొమ్మదిన్నె మండలం సీతారామాపురం గ్రామ ప్రజలు కమలాపురం నియోజకవర్గం ప్రజా నాయకుడు వైసీపీ నేత కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆద్వర్యంలో ఏకపక్షమై వైసీపీ కి సంపూర్ణ మద్దతు పలికారు. సీతారామపురం తో పాటు పరిశ్రట గ్రామాలనుంచి ప్రజలు స్వచ్ఛందంగా విచ్చేసి తెలుగుదేశం పార్టీని వదిలి వైసిపి లో చేరారు.సీతా రామాపురం గ్రామస్తులంతా వైసీపీ వైపు ఏకపక్షంగా నిలబడడం తో జగన్ జయహో నినాదాలతో హోరెత్తించారు.గ్రామస్థులు వైసిపి నాయకుడు సాయినాథ్ శర్మ ను బుధవారం సాయంత్రం గ్రామానికి ఆహ్వానించి



మంగళ హారతులతో డప్పులు వాయిస్తూ భారీ ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సాయినాథ్ శర్మ మాట్లాడుతూ చంద్రబాబు మోసపూరిత హామీలతో ప్రజలను వంచిస్తున్నాడన్నారు. తెలుగు దేశం నాయకులు అమలు సాధ్యం గాని హామీలను ప్రజల కు చెపుతూ ఓట్లు కొల్లగొట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. అమలాపురం నియోజకవర్గం లో రవీంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడం మనందరి బాధ్యతన్నారు జగన్ మోహన్ రెడ్డి నిజాయితీగా ప్రజలకు చేయగలిగే హామీలను మాత్రమే ఇచ్చారన్నారు. జగన్ మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి గా కొనసాగితేనే పేదప్రజల జీవితాల్లో వెలుగులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల వైసిపి కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి వీరపనాయిని పల్లె మండల వైసీపీ నాయకులు తిరుమలరెడ్డి జగన్మోహన్ రెడ్డి దివాకర్ రెడ్డి లక్ష్మిరెడ్డి భార్గవ్ రెడ్డి గ్రామ నాయకులు రాజారెడ్డి శేఖర్ రెడ్డి భాస్కర్ రెడ్డి శేషారెడ్డి సత్యమా రెడ్డి, బాలిరెడ్డి సురేష్ రెడ్డి మోహన్ రెడ్డి గంగిరెడ్డి రామిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, భారీ ఎత్తున మహిళలు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని వైసీపీ పార్టీలో చేరి జగన్ కు జై కొట్టారు.

# గరుడ వాహనంపై ఊరేగింపు.

### గీతా మాధురి భక్తి గీతాలు అలరించాయి..





నెల్లూరు మే 02(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని క్రిష్ణారెడ్డిపల్లి సమీపంలో ఉన్న వైకుంఠపురం కొలువై ఉన్న శ్రీ మహావిష్ణువు శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా స్వామి,అమ్మవార్లను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.భక్తులు విరివిగా పాల్గొని దర్శించుకున్నారు. అనంతరం గరుడోత్సవం వైభవంగా జరిగింది. ఉత్సవాలను పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటంతో పాటు ప్రముఖ గాయని గీతామాధురిచే పాట కచేరి జరిగింది.భక్తులు పాల్గొని తిలకించారు.

# ప్రజలుఆలోచించి కాంగ్రెస్, వామపక్ష కూటమికి ఓటువేయాలి

### -బిజెపికి కుడి, ఎడమలుగాఉన్న వైసిపి, టిడిపిలను ఓడించండి.
### -రాష్ట్రంలో రెండేకూటములు ఉన్నాయి ఒకటి బిజెపి, వైసిపి, టిడిపి, రెండోది కాంగ్రెస్, వామపక్షాలు.
### -బద్వేలు బహిరంగసభలో సిపిఎం జిల్లాకార్యదర్శి జి.చంద్రశేఖర్.

కడప, చిన్నాచౌక్, మే -02-(తరణం విలేఖరి)-మే 1వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు బద్వేలు స్థానిక నాలుగురోడ్ల కూడలిలో కాంగ్రెస్, వామపక్షపార్టీల బహిరంగసభ జరిగింది. ఈ బహిరంగసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నేడు దేశంలో 18వ సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయని, ఆంధ్రరాష్ట్రంలో పార్లమెంటుకు, అసెంబ్లీకి మే 13వ తేదీన ఎన్నికలు జరగబోతున్నాయని, ఈ ఎన్నికలలో రాష్ట్రంలో, దేశంలో ఎక్కడాలేని ఒకప్రత్యేక రాజకీయ పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలోని పాలకపక్షం వైసిపి, ప్రతిపక్షం టిడిపి 2 పార్టీలు బిజెపి పక్షంలోనే ఉన్నాయని గుర్తుచేశారు. వీరికి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్, వామపక్షాలు రెండోపక్షంలో ఉన్నాయని తెలియజేశారు. రాష్ట్రంలో త్రిముఖ పోటీలేదని, ద్వీముఖ పోటీనేనని గుర్తుచేశారు. నరేంద్రమోడీ బిజెపి కేంద్రంలో గడచిన పదిసంవత్సరాలుగా అధికారంలో ఉందని, మొదటి ఐదుసంవత్సరాలు బిజెపి దేశప్రజలకు స్విస్ బ్యాంకులోఉన్న భారతీయ కుబేరుల నల్లధనాన్ని వెలికితీసి దేశప్రజలలోని ప్రతిపేదవాని బ్యాంకు అకౌంట్లో 15 లక్షలు వేస్తానని నమ్మబలికి ఓట్లు వేయించుకొని మాట తప్పారన్నారు. పెద్ద నోట్లరద్దు అనిచెప్పి దేశ ప్రజలందరినీ బ్యాంకులముందు క్యూలోనిలబెట్టి అంతకంటే పెద్దనోట్లు ముద్రించి నల్లధనం దాచుకోవటానికి అనుగుణంగా దోపిడీవర్గాలకు కొమ్ముకాశారన్నారు. దేశంలోని పేదరిక నిర్మూలనకు కృషి చేస్తానని, రైతాంగానికి స్వామినాథ కమిషన్ సిఫారసులు అమలుచేస్తానని వాగ్దానంచేసి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటే అంతగాపెంచి, రైతులకు కనీస మద్దతుధర కల్పించకుండా దేశరాజధానిలో రైతాంగ ఉద్యమాన్ని అణిచివేయడానికి ప్రయత్నంచేసి మూడు నల్లచట్టాలు తెచ్చారని, రైతాంగ తిరుగుబాటుతో మళ్లీ వెనక్కుతగ్గి నల్ల చట్టాలు రద్దుచేశారని గుర్తుచేశారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీగాఉన్న రెండున్నరకోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తాననిచెప్పి ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టారన్నారు. మహిళలకు రక్షణ కల్పిస్తాననిచెప్పి మహిళలపై దాడులు జరుగుతున్నప్పటికి పట్టించుకోలేదన్నారు. కుల వివక్షతకు గురయ్యే దళితవర్గాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు తొలగిస్తానని




ఆర్ఎస్ఎస్ బిజెపి మాతృసంస్థ బహిరంగంగా ప్రకటించిన, నరేంద్రమోడీ ఖండించలేదన్నారు. పార్లమెంటులో గోరక్షణ చట్టంతెచ్చి దేశప్రజలను మభ్యపెట్టి దేశములోని గోమాంస ఎగుమతి కంపెనీలను ప్రోత్సహించి వారి నుండి ఎన్నికల బాండ్లుద్వారా లక్షల కోట్లు బిజెపి తీసుకున్నదని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టంలోని స్థానిక ప్రత్యేకహోదా, పోలవరానికి నిధులు, రైల్వే జోన్, రాజధాని నిర్మాణానికి నిధులు లేవని చెప్పినా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేకప్యాకేజీ ఎగ్గొట్టినా, కడప ఉక్కు ఫ్యాక్టరీ కేంద్ర ప్రభుత్వ సేల్ ఆధ్వర్యంలో నిర్మిస్తానని మాట తప్పినా, రాష్ట్రంలోనే వైసీపీ, టిడిపిలు బిజెపిని పల్లెత్తు మాటకూడా అడగలేదని, కేంద్ర ప్రభుత్వ బీజేపీ నరేంద్ర మోడీని ప్రశ్నించలేదన్నారు. మోడీతో జగన్, చంద్రబాబు, వ్యక్తిగత ప్రయోజనాలకోసం వారి కేసులకోసం లొంగిపోయారన్నారు. ముగ్గురు ఒకటేనని వారికి ప్రత్యామ్నయం కాంగ్రెసు కమ్యూనిస్టులేనని వారిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. కడపజిల్లా ఎంపీ రాజకీయాలు నేడు రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయని షర్మిలమ్మను ఎంపీగా గెలిపిస్తే కేంద్రంలో ఇండియాకూటమి అధికారంలోకి వస్తుందని , అత్యంత అవినీతికర ముఠాఅయిన బిజెపిని కేంద్రంలో అధికారంనుండి గద్దెదించాలని, బిజెపి గద్దెదిగాలంటే రాష్ట్రంలో వైసిపి టిడిపిలను ఓడించాలని, కాంగ్రెస్ ను వామపక్షాలను గెలిపించాలని ప్రజలు ఓటువేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి ఎన్.భైరవ ప్రసాద్, బద్వేల్ రూరల్ పార్టీ కన్వీనర్ డి.వెంకటేష్, బద్వేల్ పట్టణకమిటీ నాయకులు ఎం.చిన్ని, సుమారు వెయ్యి మంది సిపిఎం శ్రేణులు బహిరంగసభలో పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలుపు కోసం అర్బన్ రూరల్ లో విస్తృత ఎన్నికల ప్రచారం.

### టిడిపి బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య.






మదనపల్లి మే 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లి పట్టణం బికేపల్లి మంజునాథ కాలనీ లో మరియు రామ సముద్రం మండలంలో రజకులతో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని జోరుగా నిర్వహించారు. టిడిపి బిసి సెల్ మదనపల్లి నియోజక వర్గం అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాషాకు సైకిల్ గుర్తు పైన మరియు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ల గెలుపు కోసం కమలం గుర్తు పైన ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ కర పత్రాలు అందిస్తూ సూపర్ సిక్స్ పథకాలు మరియు మేనిఫెస్టోలో హామీలను వివరిస్తు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ బీసీల సమగ్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే నిజం చేస్తారన్నారు. ఈనెల లో జరిగే ఎన్నికల్లో రజకులు బీసీలందరూ మూకుమ్మడిగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి, నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ప్రభాకర్, మదనపల్లి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి, రెండవ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు వేమయ్య, రజక సంఘం నాయకులు గోపాల్, మదనపల్లి టౌన్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగరాజు ఎక్స్ కౌన్సిలర్ చలపతి, రెడ్డమ్మ ఈశ్వరమ్మ, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులను గెలిపిస్తే రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి

### :జానకిరామ్



సిద్ధవటం మే02(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) కూటమి అభ్యర్థులను గెలిపిస్తే రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు సుగవాసి జానకిరామ్ అన్నారు. ఉప్పరపల్లిలో తెలుగుదేశం పార్టీ, జనసేన,బీజేపీ నాయకులు కార్యకర్తలు కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక నాయకులు పుత్తా బాబు పూలమాల వేసి శాలువతో ఘనంగా సత్కరించారు అనంతరం ఇంటింటికీ తిరిగి కూటమి మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని సంక్షేమం అభివృద్ధి ఒక చంద్రబాబు నాయుడుకి సాధ్యమని అన్నారు.ఎంపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో జనసేన సమన్వయ కర్త అతికారి దినేష్, టిడిపి మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి,నాయకులు జగదీష్ కుమార్ రెడ్డి,పుత్తా బాబు, జవహర్ బాషా, దశరథ రామానాయుడు,తుర్రా ప్రతాప్,నాగం నరసింహారెడ్డి, మామిళ్ళ పిచ్చయ్య,డాక్టర్ వీరభద్రుడు,బాలిరెడ్డి,మామిడి సుబ్బారెడ్డి,భాస్కర్ రెడ్డి, రాజా యాదవ్,పొట్టా శివ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మే నెల పెన్షన్ లబ్ధిదారులకు ఎటువంటి ప్రమాదం జరిగిన చీఫ్ సెక్రటరీ దే బాధ్యత

### ..కొణతాల వెంకటరావు హెచ్చరిక




(అనకాపల్లి.మే02, తరణం ప్రతినిధి)చీఫ్ సెక్రటరీ జవహార్ రెడ్డి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేతుల్లో కీలుబొమ్మగా మారి అవ్వ తాతలను వితంతువులు దివ్యాంగులను ఇబ్బందులు పెడుతున్నారని, రాజకీయ%శీ% గా ఎన్నికల్లో లబ్ది పొందే విధంగా చంద్రబాబు నాయుడు పై దుష్ప్రచారం చేయిస్తూ పెన్షన్లు ఇంటి వద్ద ఇవ్వడానికి అవకాశం ఉన్నప్పటికీ ఎన్నికల కమిషన్ చెప్పినప్పటికీ గత నెలలో ఇచ్చిన విధంగా కాకుండా ఇప్పుడు బ్యాంకు ఖాతాలో పెన్షన్ వేయడంలో ఆంతర్యము ఏమిటని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు చీఫ్ సెక్రెటరీ ప్రశ్నించారు.గత 57 నెలల నుండి ఇంటి వద్ద పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని చాలా మంది ఎక్కువ శాతం మంది బ్యాంకు సేవింగ్ అకౌంట్ లు మనుగడలో లేవని గత నెలలోనే ప్రభుత్వం సమాచారం రప్పించుకోవడం జరిగిందని కావాలని ప్రతిపక్ష పార్టీలపై పెన్షన్ లబ్ధిదారుల్లో అనుమానాలు రేకెత్తించే విధంగా వైసీపీ పార్టీ నాయకులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తెలుగుదేశం జనసేన పార్టీలపై అబద్ధ ప్రచారాలు చేసి ఎన్నికల్లో ఓట్లు దండుకోవచ్చనే విధంగా మాట్లాడుతున్నారని వెంకటరావు వైసిపి పై మండిపడ్డారు. బ్యాంకు ఖాతాలో పెన్షన్ వెయ్యడం వల్ల బ్యాంకులకు వృద్ధులు వెళ్లి తీసుకోవాలంటే చాలా ఇబ్బందులు ఉన్నాయని వేసవి కావడంతో ఉష్ణోగ్రతలు పెరిగాయని, వాతావరణ శాఖ కూడా పెద్ద వయసు వారు ఎండలో బయటికి వెళ్ళవద్దని హెచ్చరికలు చేసిన వాటిని కూడా చీఫ్ సెక్రటరీ పట్టించుకోలేదని దీని మూలంగా రాష్ట్రంలో బ్యాంకులకు వెళ్లిన వృద్ధులు ఎండ వేడిమిని తట్టుకోలేక ఇద్దరు ముగ్గురు చనిపోయినట్లుగా మీడియాలో సమాచారం వస్తుందని దీన్ని ప్రభుత్వ హత్యలు గానే చూడాలని చీఫ్ సెక్రటరీ బాధ్యత వహించవలసి ఉంటుందని వెంకటరావు అన్నారు. అనకాపల్లి లో 33,796 పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని, 74 సచివాలయాలు ఉన్నాయని 560 మంది సిబ్బంది ఉన్నారని,ఒక్కొక్క ఉద్యోగికి 60 నుండి 70 మంది పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్దనే ఇచ్చినట్లయితే మూడు గంటల సమయంలో పూర్తవుతుందని,ఇటువంటి అవకాశం ఉన్నప్పటికీ కూడా చీఫ్ సెక్రటరీ జవహార్ రెడ్డి జగన్ రెడ్డి రుణం తీర్చుకోవడానికి ఎన్నికల్లో పెన్షన్ లబ్ధిదారులు వైసీపీకి ఓట్లు వేసే విధంగా తెలుగుదేశం పార్టీపై వ్యతిరేకత వచ్చే విధంగా కుట్రలు, కుతంత్రాలతో మే నెల పెన్షన్లను బ్యాంకు ఖాతాలో వెయ్యడం వల్ల అవ్వ తాతలు వితంతువులు దివ్యాంగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వీరికి ఎటువంటి ఆపద కలిగిన వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని వెంకటరావు హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో పెంటకోట వెంకటరమణ బుద్ధ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# జగన్, బాబులు రాష్ట్రానికి ద్రోహంచేసిన మోదీని ప్రశ్నించకపోవడం దారుణం

### -షర్మిల గెలుపుకు సిపిఎం సంపూర్ణమద్దతు.
### -సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్.



కడప, చిన్నచౌక్, మే-02-(తరణం విలేఖరి)-మే రెండవతేదీ జమ్మలమడుగు నియోజకవర్గంలోని పలుప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ కడప ఎం.పీ.అభ్యర్థి వై.యస్.షర్మిలరెడ్డితోకలిసి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడపజిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పలుసభలలో మాట్లాడుతూ..రాష్ట్రానికి ద్రోహంచేసిన బిజెపిని,నరేంద్ర మోడీని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు ఎందుకు ప్రశ్నించరని అడిగారు. . గురువారం కాంగ్రెస్ ఎం.పీ.అభ్యర్థి షర్మిల రోడ్ షో కార్యక్రమంలో చంద్ర శేఖర్ మాట్లాడుతూ.. నేడు దేశంలో జరుగుతున్న 18వ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆంధ్రరాష్ట్రంలో పార్లమెంటుకు, అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో వైసీపీ, టిడిపి, బిజెపిలు ఒక పక్షం అయితే, కాంగ్రెస్, వామపక్షాలు మరోపక్షంగా పోటీలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వకపోయినా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ లేదన్నా, మోదిని మాత్రం జగన్, చంద్రబాబులు ప్రశ్నించడం లేదన్నారు.10 సంవత్సరాల నుండి ప్రధానమంత్రి ఏ ఒక్క వాగ్దానం అమలు చేయలేదని ఆయన అన్నారు. మోడీ పేదల బ్యాంక్ అకౌంట్ లో పది లక్షలు వేస్తామని చెప్పిన మాట ఏమైంది ?, కోటి ఉద్యోగాల హామీ ఏమైంది? రైతులకు గిట్టుబాటు ధర ? ధరల స్థిరీ కరణనిధి ఎక్కడని సిపిఎం గా ప్రశ్నిస్తున్నామన్నారు. మహిళల సంరక్షణకోసం కేంద్రప్రభుత్వం చట్టాలు చేయడంలో అలసత్వం చూపిందన్నారు. అగ్రవర్ణాల వారు దురహంకారంతో గుజరాత్ రాష్ట్రంలో, ఒక గర్భవతిని సామూహికంగా మానభంగంచేసి, ఆ కుటుంబ మొత్తాన్ని చంపేస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారికి క్షమాభిక్ష పెట్టి జైలునుండి వదిలిపెట్టడం, సమర్థించడం సిగ్గుచేటని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి సంబంధించి నిధులను దశలవారీగా 10 సంవత్సరాలలో తగ్గిస్తూ ఆ పథకాన్ని నిర్వీర్యంచేసే పరిస్థితికి బిజెపి ప్రభుత్వం తెచ్చిపెట్టిందన్నారు. ఉపాధి కూలీలకు కనీసకూలీ 600 కు పెంచాలని అడుగుతూఉంటే పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఇలాంటి తరుణంలో జిల్లాప్రజలు జగన్, చంద్రబాబులను ఓడించి, షర్మిలకు మద్దతు తెలపాలన్నారు. రాష్ట్రానికి స్టీల్ ప్లాంట్ రావాలంటే 25 కు 25 ఎం.పీ.స్థానాలను ఇవ్వాలని అడిగితే ప్రజలు 22 ఎం.పీ. స్థానాలు ఇచ్చిన ప్రయోజనం లేదన్నారు. లిబర్టీసంస్థ పేరుతో స్టీల్ ప్లాంట్ ను ముందుకు తీసుకెళ్లి ఆ సంస్థ దివాలా తీయడంతో జగన్మోహన్ రెడ్డి విలువ పోగొట్టుకున్నారన్నారు. జిందాల్ వారితో మరో ఒప్పందం చేసుకొని వెయ్యి కోట్లతో పనులు చేపడతామని చెప్పి కనీసం వందకోట్లు కూడా ఖర్చుచేయలేదన్నారు. రాష్ట్ర, జిల్లా ప్రజలను అబద్దాలు, మోసాలు, భ్రమలకు గురిచేసే ముఖ్యమంత్రిని దించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మద్యపాన నిషేధం దశలవారీగా చేస్తామనిచెప్పి ప్రభుత్వం నేరుగా మద్యం దుకాణాలుపెట్టి 42 వేల కోట్ల నగదు వసూలుచేశారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలతో తాత్కాలిక ఉపశమనం కల్పిస్తూ, శాశ్వతంగా ప్రజల కొనుగోలుశక్తిని పెంచడంలో వైసిపి ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కావున జిల్లాలో వైసిపి, టిడిపి, బిజెపి, అభ్యర్థులను జిల్లాలోని ప్రజా శ్రేణులు ఓడించి షర్మిలకు,కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా అసమ్మతి వైసిపి, టిడిపి శ్రేణులు షర్మిలకు క్రాస్ ఓటు వేసేపరిస్థితి జిల్లాలో పెద్దసంఖ్యలో నెలకొందన్నారు. ఈ క్రమంలో సిపిఎం పార్టీ, ఇండియా కూటమిలోని కాంగ్రెస్కు జిల్లాలో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కడపజిల్లా ఎంపీగా వై.ఎస్. షర్మిలను మరియు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించేందుకు ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బెల్లం మనోహర్, డి.వై.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, సిపిఎం జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి గోపాల్ దాస్, యేసుదాసు, సభ్యులు దాసరి విజయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలోనే ముస్లిం మైనారిటీలు అన్ని విధాల అభివృద్ధికి సహకారం.

### మోదీని ఎదుర్కొనే సత్తా జగన్ కే సాధ్యం.
### ఎన్డీఏ గెలిస్తే నాలుగు శాతం మైనార్టీ రిజర్వేషన్లు తొలగిస్తారు.
### వైసిపి తోనే ముస్లింలు ఆర్థిక సామాజిక రాజకీయంగా ఎదిగారు.
### ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమ్మేళనంలో కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, వైసీపీ నాయకులు.



మదనపల్లి మే 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :జగనన్న ప్రభుత్వంలోనే ముస్లిం మైనారిటీలు అన్ని విధాల అభివృద్ధికి చెందడానికి సహకారం అందించారని కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సిఎస్ఐ ఫంక్షన్ హాల్ నందు ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ ఎండిసీ చైర్ పర్సన్ షమిమ్ అస్లాం, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఖాదర్ బాషా, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్లు నూర్ ఆజాం, జింక చలపతి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మోడీ వర్సెస్ జగన్ మధ్య ఎన్నికలు జరుగు తున్నాయిన్నాయనే విషయాన్ని ముస్లిం మైనారిటీ లు గుర్తించాలన్నారు. ఎన్డీఏ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల హక్కులను కాలరాయడానికి కొత్త చట్టాలను తీసుకు వచ్చారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలను చంద్రబాబు ఒక్కడే ఎదుర్కొనలేక పవన్ తో చేతులు కలిపిన ఓడించడం సాధ్యం కాక బిజెపితో జత కట్టడం జరిగిందని వివరించారు. రాష్ట్రంలో వైసీపీని ఓడించేందుకు టిడిపి జనసేన, బిజెపి, కాంగ్రెస్ పార్టీలన్నిఏకమయ్యాయని నిప్పులు చెరిగారు. ఈ నాలుగు పార్టీల లక్ష్యం చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి ని చేయడమేనన్నారు. 9 ఏళ్ళ టిడిపి పాలనలో చంద్రబాబు మైనార్టీలకు రిజర్వేషన్లు ఇవ్వలేదని వారి అభివృద్ధికి అండగా నిలిచిన దాఖలాలు లేవన్నారు. కేవలం జగన్మోహన్ రెడ్డి పాలనలో మాత్రమే మైనార్టీలు వారి పిల్లలను చదివించుకొనేలా అన్ని విధాల సహకారం అందించారని, అలాగే వైద్యం, సొంత ఇండ్లు, తో సంక్షేమ పథకాలు అందించారనిని కొనియాడారు. దేశ చరిత్రలో ఇప్పటివరకు జగనన్న ప్రభుత్వం అమలు చేసిన విధంగా డిబిటి పద్ధతి లో ఏ రాష్ట్రం అమలు చేసిన దాఖలాలు లేవన్నారు.ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు గా ఏడు గురు మైనార్టీల కి అవకాశం ఇచ్చారని, ఎంతో ముందుకి రాజకీయం గా అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. కావున 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గా మిథున్ రెడ్డి ని, ఎమ్మెల్యే అభ్యర్థి గా నిస్సార్ అహమ్మద్ ను ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ వైయస్సార్ చేసిన పథకాలకంటే మరింత ఎక్కువగా జగన్మోహన్ రెడ్డి మైనార్టీల సంక్షేమానికి అండగా నిలబడ్డారని తెలిపారు. కేవలం మైనార్టీలకు 21వేల కోట్ల రూపాయలు డిబిటి పద్ధతిలో అందజేశారని గుర్తు చేశారు. మైనార్టీలకు వైకాపా పూర్తి రక్షణ కల్పిస్తుందని, టిడిపికి ఓటు వేసిన బిజెపికి వేసినట్టేనని స్పష్టం చేశారు. నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో మాత్రమే కులమత రాజకీయాల కతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారన్నారు.ఎన్డీఏ గెలిస్తే నాలుగు శాతం మైనార్టీ రిజర్వేషన్లు తొలగిస్తారని రంజాన్ తోఫా వల్ల మైనార్టీలకు ఒరిగేదేమీ లేదన్నారు. మైనార్టీల పిల్లలు చదువు కోవడం ద్వారా వారి భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల పక్షపాతిగా అన్ని విధాల ముందుకు తీసుకు వెళ్లడానికి తాను ముందు ఉంటానన్నారు. ప్రతి మైనారిటీ కుటుంబం సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ ఎమ్మెల్యేలను గెలిపించి చట్టసభలు పంపాలని కోరారు. మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా మాట్లాడుతూ వైసిపి పాలనలో మైనార్టీలపై దౌర్జన్యాలు ఎక్కడ జరగలేదని సవాల్ విసిరారు. చంద్రబాబు పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్లే కార్డులు చూపినందుకు దేశద్రోహం కేసు పెట్టిన ఘనత టిడిపిదే అన్నారు. వైసిపి తోనే ముస్లింలు ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా ఎదిగారన్నారు. ఈ కార్యక్రమం లో రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ, మున్సిపల్ కౌన్సిలర్లు కాజా, సలీం, కరిముల్లా, ఇర్ఫాన్ ఖాన్, రఫీ, మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ రియాజ్, శ్రీ చందు, పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీ ప్రజాప్రతినిధులు, మత పెద్దలు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో సి.హెచ్.ఓ లు వడదెబ్బ, వడగాలులు పై అవగాహన కల్పించాలి.

### డి.పి.ఎమ్.ఓ..డాక్టర్ రియాజ్బెగ్





రాయచోటి మే02 తరణం ప్రతినిధి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో సి.హెచ్.ఓ లు వడదెబ్బ, వడగాలులు పై అవగాహన కల్పించాలని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (డి.పి.ఎమ్.ఓ)..డాక్టర్ రియాజ్బెగ్ ఆదేశించారు. గురువారం డి.పి.ఎమ్.ఓ డాక్టర్ రియాజ్బెగ్ డి.ఎన్. ఎమ్.ఓ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తో కలసి పి.హెచ్.సి కలకడ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా పి.హెచ్.సి లో నిన్న కాన్పు ఐన మహిళను పరామర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు సురక్షితమని ఆరోగ్య ఆసరా పథకం పరిధిలో రూ 5000/- వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది అన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో వడదెబ్బ, వడగాలులు పై విస్తృతంగా అవగాహన కల్పించాలని,ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్ తగినన్ని అందుబాటులో ఉంచుకొని పంపిణీ చేయాలని ప్రతీ సచివాలయంలో, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మరియు పి.హెచ్.సి లలో ఓ.ఆర్.ఎస్ కార్నెర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డి.ఎన్.ఎమ్.ఓ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలు ఉన్న అనుమానితులు ఉంటే కన్ఫర్మేషన్ చేయించి ఒకవేళ లెప్రసి అని నిర్ధారణ ఐతే ఉచితంగా చికిత్స ప్రారంభించాలని సిబ్బందికి తెలిపారు. ఈకార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ మల్లికార్జున, డాక్టర్ మోహన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

03.05_Thur-Tharanam 1-8.qxd 5/2/2024 8:52 PM Page 5



# ప్రపంచ కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలియజేసిన..భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, మే 02 (తరణం ప్రతినిధి):మే డే సందర్భంగా కార్మికులందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం అని అన్నారు. చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారన్నారు.1923లో మొదటిసారి భారతదేశంలో 'మే డే'ను పాటించడం జరిగిందన్నారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటి నుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మే డే'ను పాటించడం జరిగింది, కానీ అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చిందన్నారు. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించు కోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలను ఐ.టి రంగంలో కూడా అమలుకై పోరాటం ఈనాడు అత్యంత అవసరం అని అన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి అని అన్నారు. అసంఘటిత రంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్%-%సోర్సింగ్ లోను కార్మిక చట్టాల నియమాలు అమలులో లేవు అని అన్నారు. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టు బడిదారులు, బహుళజాతి కంపెనీలు, మొదలైన పీడక వర్గాలు శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతి ఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. ప్రపంచ శాంతిని అసలు ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన చారిత్రక సందర్భం కూడా ఇదే అని అన్నారు. శ్రామికులు కార్మికులు బడుగు బలహీన వర్గాల వారు కావున నాయకులు యువజన నాయకులు అందరూ కూడా కార్మికుల తరఫున పోరాటం చేయాలని వారికి తగిన ప్రతిఫలం అందాలని వారి తరపున ఎప్పుడైనా నేను పోరాటానికి సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు రమేష్ యాదవ్ మాట్లాడుతూ..కార్మికుల చైతన్యం కోసం కార్మికుల ఐక్యత కోసం కార్మికుల కష్టానికి తగ్గ ప్రతిఫలం కోసం నిత్యం వారికి అండదండగా ఉంటూ వారి తరపున పోరాటం చేయడానికి



సదా ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని అన్నారు. కార్మికుల శ్రమను దోపిడీ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ..ఈ వెట్టిచాకిరీ మేం చేయలేమని కార్మికులు పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం అని అన్నారు. ప్రజలందరూ కార్మికులకు గౌరవం ఇవ్వాలని చిన్నచూపు చూడకూడదని, వారికి తగిన ప్రతిఫలం అందడంలో ప్రజలు సైతం సహకారం అందించాలని అన్నారు. ఇంకా మన దేశంలో కార్మిక చట్టాలు పూర్తిస్థాయిలో అమలు నోచుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర సలహాదారులు నారాయణ రావు, సీనియర్ జర్నలిస్ట్, బిసి ఐక్యవేదిక సెంట్రల్ యూనివర్సిటీ యూత్ బీసీ ఐక్యవేదిక చైర్మన్ శ్రీరామ్ యాదవ్, ఏపీ తెలంగాణ బీసీ కార్యదర్శి వెంకటేష్ ముదిరాజ్, శేరిలింగంపల్లి బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, మియాపూర్ డివిజన్ బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు సరోజినమ్మ, బీసీ మహిళా కార్యదర్శి వెంకటలక్ష్మి, కొండాపూర్ డివిజన్ బీసీ సంఘం అధ్యక్షులు మక్బూల్ భాయ్, బిహెచ్ఎల్ కార్మికులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎంసిపిఐ (యు) పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



శేరిలింగంపల్లి,మే 02 (తరణం ప్రతి ఇది):శేరిలింగంపల్లి నియోజకవర్గం మేడే ని పురస్కరించుకుని మియాపూర్ ప్రాంతంలో ఎంసీపీఐ(యు)పార్టీ జెండాలను జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మైథం శెట్టి ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ ప్రాంతంలోని జండాలను ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ..మేడే యొక్క ఆవశ్యకతను, కార్మికులు హక్కులు గుర్తుచేశారు, మేడే పోరాట స్పూర్తితో కార్మిక, కర్షకుల కూలి నాలి, చిన్న, సన్నకారు యావత్తు కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడి ప్రైవేటు కంపెనీలకు వ్యతిరేకంగా , సమాన పనికి సమాన వేతనం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వనం సుధాకర్ సభ్యులు, కుంభం సుకన్య, తాండ్ర కళావతి, పి భాగ్యమ్మ, అంగడి పుష్ప, తుడుం అనిల్ కుమార్, మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, డివిజన్ నాయకులు గూడ లావణ్య, జి శివాని, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కర్ర దానయ్య, వై రాంబాబు, రాజు, కే రాజు, బి.రవి, గణేష్, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ పార్లమెంటుకు మాజీ రాష్ట్ర, కేంద్ర మంత్రులు

## ఐ కె రెడ్డి వేణుగోపాలాచారిల చేరిక,చేతికి,కలిసి వచ్చేనా?

నిర్మల్ మే 2మంత్ర రాజం దేవేందర్ (తరణం బ్యూరో )త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు కలిసి వచ్చేనా,అదిలాబాద్ ఎస్టి పార్లమెంటుకు మాజీ రాష్ట్ర కేంద్ర మంత్రులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారిల చేరిక చేతికి కలిసి వస్తుందా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు నిర్మల్ జిల్లా కేంద్రానికి సంబంధించిన వాస్తవ్యులు అపర చాణక్యులు ఉమ్మడి జిల్లాల్లా ని శాసించిన మూడుసార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు ఎంపీగా హైటెక్ సాధించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల్లో మంత్రి పదవుల్లోఉండి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఢిల్లీ అధికార ప్రతినిధిగా పనిచేసిన డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి, జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎమ్మెల్యేగా ఎంపీగా గెలిచి రెండు పర్యాయాలు బి ఆర్ ఎస్ లో వరుసగా రాష్ట్ర మంత్రిగా ఉన్న అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాతో పాటు అదిలాబాద్ పార్లమెంటు స్థానంలో తమ వర్గాలతో చేతు (హస్తం) గుర్తుకు కలిసి వస్తుందని పలువురు భావిస్తున్నారు అయితే అదిలాబాద్ పార్లమెంటు స్థానం గడచిన ఎన్నికల్లో బిజెపి గెలుచుకోగా ఈసారి కూడా బిజెపి కైవసం చేసుకోవాలని బి ఆర్ ఎస్ కు చెందిన మాజీ ఎంపీ గేడెం నగేష్ కు సెట్టింగ్ ఎంపీ ని పక్కన పెట్టి బిజెపి టికెట్ కేటాయించింది అదిలాబాద్ పార్లమెంటు స్థానం పరిధిలోని 7 నియోజకవర్గాల్లో ఒకే ఒక్క ఖానాపూర్ కాంగ్రెస్ కైవసం అయింది నాలుగు స్థానాల్లో బిజెపి ఎమ్మెల్యేలు గెలిచి పట్టు సాధించుకోగా 2 స్థానాల్లో టిఆర్ఎస్ పార్టీ ఇద్దరు ఎమ్మెల్యేలు గెలుచుకుంది దీంతో బిజెపి స్థానం అయిన ఆదిలాబాద్



పార్లమెంట్ ఎలాగైనా హస్తగతం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎం ఎల్ ఎ బొజ్జు పటేల్ సైతం వివిధ పార్టీల నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంలో సఫలీకృతులయ్యారు ఈ దరిమిల మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి మాజీ రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేతికి కలిసి వస్తుందా పార్లమెంట్ ఎన్నికల అనంతరం వరకు వేచి చూడాల్సిందేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.అదిలాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో కమలం వికసిస్తుందా హస్తగతం అవుతుందా, అమాత్యుల రాక ఏం చేస్తుందో వైట్ అండ్ సి.

# ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేయండి..ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## అమీన్ పూర్ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో సమావేశం



పఠాన్ చేరు, మే 02 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేయాలని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. గురువారం ఉదయం అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న పార్టీ ప్రచార శైలిని అడిగి తెలుసుకున్నారు. బూత్ స్థాయి సమావేశాల ద్వారా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ.. ఉదయం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కోరారు. గత నాలుగేళ్లలో మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధిని ఓటర్లకు వివరించడంతో పాటు, అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు బాల్ రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, మంజుల ప్రమోద్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, నవనీత జగదీష్, బాయిని బాలమణి బాలరాజ్, కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యునుస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నల్ల రవీందర్ రెడ్డి, కాటా రాజు గౌడ్, కొల్లూరు యాదగిరి, దాస్ యాదవ్ సత్యనారాయణ గౌడ్, నల్ల మాధవరెడ్డి, మహేందర్ రెడ్డి, ఆంజనేయులు, చౌటకూరి సురేందర్ రెడ్డి, చౌటకూరి మైపాల్ రెడ్డి, సత్యనారాయణ, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

## కార్మికులకు ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే శుభాకాంక్షలు..కాట శ్రీనివాస్ గౌడ్

పఠాన్ చేరు, మే 02 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా రామచంద్రాపురం లోని కన్వెన్షన్ హాల్ లో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు కి మద్దతును తెలుపుతూ ఉమ్మడి మెదక్ కార్మిక సంఘాలు ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిసిసి ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, పఠాన్ చేరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, ఎంపీ అభ్యర్థి నీల మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ మాట్లాడుతూ..ముందుగా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలుపుతూ, మెదక్ పార్లమెంట్ కు ప్రాతినిధ్యం వహించిన ఇందిరాగాంధీ గతంలో మనకు బిడిఎల్, బిహెచ్ఇఎల్, ఓడిఎఫ్ లాంటి పరిశ్రమలను తెచ్చి కార్మికులకు ఉపాధిని కల్పించారు అని గుర్తు చేశారు. ప్రజలకు ఏదైనా మేలు చేసిన పార్టీ ఏదైనా ఉందంటే కాంగ్రెస్ పార్టీ ఒకటే అన్నారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మధుని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్తూరు మాజీ సర్పంచ్ పెంటయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్మిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సియు హ్యూమానిటీస్ డీన్ గా ఆచార్య జంధ్యాల ప్రభాకర్ రావు



శేరిలింగంపల్లి, మే 02 (తరణం ప్రతినిధి):హెచ్ సియు, మానవీయ శాస్త్రాల విభాగం నూతన డీన్ గా ఆచార్య జంధ్యాల ప్రభాకర్ రావు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గత మూడేళ్ల పాటు డీన్ గా ఆచార్య వి. కృష్ణ నుండి ఈ బాధ్యతలు తీసుకున్నారు. ఆచార్య వి కృష్ణ డీన్ గా తన మూడేళ్ల కాలంలో నూతన అధ్యాపకుల రిక్రూట్మెంట్ లోను, పదోన్నతులు కల్పించడంలోని చురుకైన పాత్రను నిర్వహించారని, మానవ శాస్త్రాల విభాగం అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ఈ సందర్భంగా పాల్గొన్న వివిధ శాఖ అధ్యక్షులు, ఆచార్యులు ప్రశంసించారు. తన విధిని తాను నిర్వర్తించాననీ, తనకు సహకరించిన అందరికీ ఆచార్య వి. కృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల, తెలుగు, హిందీ, సంస్కృతం, ఫిలాసఫీ తదితర శాఖల అధ్యక్షులు ఆచార్య డి.మురళీ మనోహర్, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య సిహెచ్. అన్నపూర్ణ, ఆచార్య అంబా కులకర్ణి, ఆచార్య అరుళ్ మోజీ, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య లక్ష్మీ నారాయణ లెంకా, ఆచార్య పిల్లలమర్రి రాములు, ఆచార్య గోనానాయక్, ఆచార్య హైమవతి, డా పి.విజయ్ కుమార్, సురేష్ కుమార్, భవానీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు మే డే స్ఫూర్తి

## ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస చారి

నిర్మల్ మే 2(తరణం బ్యూరో ) కార్మికులకు మే డే స్ఫూర్తి అని నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ముందు, నిర్మల్ బస్ డిపో వద్ద, సివిల్ సప్లై చించోల్లి, మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐటియుసి కార్యాలయంలో ఆధ్వర్యంలో కార్మిక యూనియన్ నాయకులు జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస చారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం,వారి జీవిత ప్రమాణాలు మెరుగుపరచడం కోసం నేటికీ పోరాటాలు చేయాల్సి వస్తుందని ప్రభుత్వాలు కార్మికులను భౌతికంగా వాడుకుంటున్నారు తప్ప మనుషులుగా గుర్తించడం లేదని కార్మికుల కనీస వేతనం, మెరుగైన జీవన ప్రమాణాలు, వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్మికులు పోరాట స్ఫూర్తిని మరువరాదని



శ్రీనివాస చారి అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు ఎస్ఎన్ రెడ్డి. డాక్టర్ దశరథ్ ఆర్ఎంవో. ఆనంద్ రావు. సివిల్స్ సప్లై, మున్సిపల్ కార్మికులు ,ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన బేతాళ స్వామి జాతర బండ్ల ఊరేగింపు



పఠాన్ చేరు, మే 02 (తరణం ప్రతినిధి):పూర్వకాలం నుండి ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకునే బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భక్తులు తమ మొక్కుబడులు చెల్లింపుల్లో భాగంగా దేవాలయం చుట్టూ ఎడ్ల బండ్లను తిప్పుతారు. మెదక్ జిల్లా అల్లాదుర్గంలో గల బేతాళ స్వామి జాతర ఉత్సవాలు 11 రోజులు గా ఎంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఉన్న అన్ని అమ్మవారి గుళ్లకు రోజుకో దేవతకు బోనాలు సమర్పిస్తారు. అనంతరం బేతాళ స్వామి కి జాతర బండ్లు తిప్పుతారు. ముందు ఒకరు బండ్లు తిప్పకా, ఐదు రోజులకు పాసి బండ్లు అని తిప్పుతారు. ధీంతో జాతర ఉత్సవాలు ముగిసినట్లు భావిస్తారు. గురువారం పాసి బండ్ల ఊరేగింపు ఎంతో ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా, హైదరాబాద్, కర్ణాటక, మహారాష్ట్ర నుండి కూడా భక్తులు భారీ సంఖ్యలో హాజరై తమ మొక్కలు చెల్లించుకుంటారు.

# మే 31 వరకు 30 యాక్ట్ అమల్లో ఉంటుంది

### ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల




నిర్మల్ మే 2(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 01 మే 2024 31 మే 2024 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదని అన్నారు నిషేదిత ఆయుధలు,కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదన్నారు ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేవిదంగా ప్రవర్తిస్తే చర్యలు లుంటాయిన్నారు పబ్లిక్ మీటింగ్ లను జనసమూహం ప్రోగు అవుట నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధమన్నారు లౌడ్ స్పీకర్ లు, డీజే లు ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులని ఎస్పి జానకి షర్మిల పేర్కొన్నారు.

# జగనన్న గెలుపు పేదల జీవితాలకు మలుపు.

### పేద ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడు జగన్.
### 23వ వార్డు కౌన్సిలర్ గిరిజా సాయి శేఖర్ రెడ్డి.



మదనపల్లె మే 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : జగనన్న గెలుపు పేదల జీవితాలకు మలుపని,పేద ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని 23వ వార్డు కౌన్సిలర్ గిరిజా వైసీపీ యువ నాయకులు సాయి శేఖర్ రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం 23వ వార్డు పరిధిలో మదనపల్లి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల గెలుపు కోసం ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజా సాయి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజారంజకమైన పాలన అందించారని కొనియాడారు.ప్రజలకు మంచి చేయాలని ఆయన నిరంతరం పరితపిస్తుంటా రన్నారు. ప్రజల జీవితాల్లో ఆనందం నింప డానికి మరోసారి జగనన్నను ఆశీర్వదించాలన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం నిర్విరామ కృషి చేస్తున్నారన్నారు. పెద్దిరెడ్డి కుటుంబం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని కితాబునిచ్చారు.

# సీఐటీయు ఆధ్వర్యంలో పలు చోట్ల ఘనంగా మేడే ఉత్సవాలు

శేరిలింగంపల్లి, మే 02 (తరణం ప్రతినిధి):సీఐటీయు ఆధ్వర్యం లో మియపూర్ విద్యుత్ కార్యాలయం వద్దా, అలాగే చందానగర్ హుడా కాలనీ లో వివిధ రంగాల కార్మికుల సమక్షంలో మేడే ఘనంగా నిర్వహించారు. సీనియర్ కార్మిక నాయకులు జగదీష్ మియాపూర్ లో, ఆనంద్ చందానగర్ లో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి సీపీఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి సి శోభన్, జోన్ కమిటి సభ్యులు వి.మాణిక్యంలు మాట్లాడుతూ..8 గంటల పని విధానం కోసం, కార్మికుల హక్కుల కోసం కార్మికులు రక్తం చిందించిన రోజు అని అన్నారు. కార్మికులు ఉద్యోగులు పోరాడి సాధించుకున్న హక్కుల్ని ఇప్పుడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వము కాలరా స్తుందని అన్నారు. సంపద సృష్టించే కార్మికులకు కనీస వేతనాలు కూడా లేవని చెప్పారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల పరిస్థితి ఇంకా దారుణంగా ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ కి కార్మికులు ఉద్యోగులు అందరు తగిన బుద్ది చెప్పాలని అన్నారు. సీఐటీయు శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి కె కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్, అంగన్ వాడి, మున్సిపల్



కార్మికులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా రంగాల నుండి మహేందర్, శివ, కృష్ణ, నాగమణి, యశోద, శివలీల, ముతమ్మ, తదితరులు పాల్గోన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజు

నిర్మల్ మే2(తరణం బ్యూరో )పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సంద్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతీ రెండు గంటలకు ఓటింగ్ శాతానికి సంబంధించిన వివరాలను ఖచ్చితంగా పంపాలని ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లు, రెండో విడత ఈ.వీ.ఎం ల ర్యాండమైజేషన్ వివరాలు, ఓటర్ గుర్తింపు స్లిప్పుల పంపిణీ, హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున పోలింగ్ కేంద్రాలలో ఫ్యాన్లు, టెంటు, త్రాగునీరు, విద్యుత్, ర్యాంప్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏ ఎన్ ఎం, ఆశా కార్యకర్తలను, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను, ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే 62 శాతం ఓటర్ గుర్తింపు స్లిప్పులను పంపిణీ చేశామని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి తొలి విడతలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. జిల్లాలో ఈ నెల 3, 4 తేదీల్లో హెూం ఓటింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వంద శాతం వెబ్ కాస్టింగ్ చేయనున్నట్లు తెలిపారు. 105 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కేంద్రాల



బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వెబ్ కాస్టింగ్ పరిశీలనకు 20 మంది పరిశీలకులను నియమించామని, ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగ్ రావు, నిర్మల్, భైంసా, ఉట్నూర్ ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, జివాకర్ లు, డీ.ఆర్.డీ.వో విజయ లక్ష్మి, డీ.ఈ.వో రవీందర్ రెడ్డి, రవాణా శాఖ అధికారి దుర్గాప్రసాద్, డీ.పీ.ఆర్.వో విష్ణువర్ధన్. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో గోవింద్, ఉపాధి కల్పన శాఖ అధికారి రాములు, ఈ డీ ఎం నదీం, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస్. అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకే ఓటేద్దాం, బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం

### కార్పోరేటర్..ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి,మే 02 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు మద్దతుకై మియాపూర్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్, మియాపూర్ విలేజ్ లలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ..చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇద్దాం అని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని. పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని.బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని మత



రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టా ఆనంద్ సమక్షంలో టీడీపి లోకి 20 కుటుంబాలు చేరిక

బ్రహ్మంగారి మఠం, మే 02(తరణం విలేఖరి) : మండల కేంద్రంలోని బాలయ్య నగర్ నందు బీసీ సామాజిక వర్గానికి చెందిన దూదేకుల కులస్తులు మైదుకూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సోదరుడు పుట్టా ఆనంద్ యాదవ్ తో పాటు టీడీపీ మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి, పోలిరెడ్డి, యస్.ఆర్. శ్రీనివాసులరెడ్డి, సాంబశివారెడ్డి సమక్షంలో సుమారు 20 కుటుంబాలు వైకాపా నుండి తెదేపా కండువా వేసుకొని పార్టీలో చేరడం జరిగింది. అనంతరం ఆనంద్ యాదవ్ మాట్లాడుతూ 40 ఏండ్ల రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడును వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడానికి మైదుకూరు నియోజకవర్గం నుండి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న పుట్టా సుధాకర్ యాదవ్ ను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ ప్రభుత్వంలో 5 సంవత్సరాల పాటు ఎదుర్కుంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటును జయించి గెలిపించగలరని ఇంటింటా ప్రచారంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ వల్లి, నాగూర్ భాష, రసూల్,



చిన్న, దస్తగిరి, మాఫిర, అబ్దుల్లా, భాష, సుబ్బరాయుడుతో పాటు పలువురు టీడీపీ లోకి చేరడం జరిగింది.

03.05_Thur-Tharanam 1-8.qxd 5/2/2024 8:52 PM Page 7



# షాజహాన్ బాషా ను కలసిన లారీ మరియు మినీ లారీ బాడీ బిల్డర్ యూనియన్ నాయకులు కార్మికులు, న్యాయ వాదులు.

### టిడిపి కి సంపూర్ణ మద్దతు.

మదనపల్లి మే 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఉమ్మడి పార్టీ ల టిడిపి అభ్యర్థి షాజహాన్ బాషా ను మదనపల్లి లారీ మరియు మినీ లారీ బాడీ బిల్డర్ యూనియన్ నాయకులు, కార్మికులుమర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే షాజహాన్ భాషా ను దుశ్యాలువ తో సన్మానించి అయన విజయానికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ఈ నెల లో జరిగే ఎన్నికల్లో ఉమ్మడి పార్టీ ల ఎమ్మెల్యే మరియు ఎంపీ అభ్యర్థుల విజయానికి మద్దతు ఇవ్వాలని కోరారు. తనతో పాటు ఎంపీ గెలువు లో ప్రధాన పాత్ర పోషించా లన్నారు. ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పాటు కాగానే లారీ మరియు మినీ లారీ బాడీ బిల్డర్ యూనియన్ నాయకులు, కార్మికులు సమస్యల పరిష్కారం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అలాగే మదనపల్లి పట్టణం లో న్యాయవాదులు మరియు గుమస్తాలతో సమావేశ మాయ్యారు. నియోజక వర్గం లో తెలుగుదేశం జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీల అభ్యర్థులు గెలుపుకు



న్యాయవాదులు అండగా నిలవాలని షాజహాన్ భాష విజ్ఞప్తి చేశారు. న్యాయ వాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకున్న సీఎం రమేష్



(అనకాపల్లి.మే02, తరణం ప్రతినిధి)చోడవరం నియోజకవర్గం బుచ్చయ్యపేట మండలం రాజాం,ఆర్ భీమవరం గ్రామలలో ఉపాధి హామీ కూలీలతో సమస్యలు అడిగి తెలుసుకుంన్నారు,అనకాపల్లి కూటమి ఎం.పీ అభ్యర్థి సీఎం రమేష్ ఈ సందర్భంగా వారితో గెలిచిన వెంటనే ఎం.పీ నిధులతో మొట్ట మొదటిగా వాటర్ ప్లాంట్ నిర్మాణం రాజాం లో చేపడతామని..తాగు నీరు సాగు నీరు కొరకు కొరకు ఆవేదన చెందాల్సిన అవసరం లేదు ఆ భాద్యత నాది అంటూ హామీ ఇచ్చారు.జిల్లా లో ఉన్న కంపెనీ ల సహకారం తో గ్రామం లో అనేక అభివృద్ధి కార్యక్రమలు శ్రీకారం చుడదామని..ఒక్క అవకాశం ఇవ్వండి మన ఊరు దశ దిశ మార్చుకుందాం అంటూ పిలుపు నిచ్చారు,పెదరికం లేని కుటుంబలు మన దేశంలో ఉండటమే లక్ష్యంగా ముచ్చటగా మూడోసారి ప్రధాన మంత్రి మోడీ రావాలని..సొంత చెల్లిని తల్లిని మోసం చేసినోడు రాష్ట్రము లో మహిళలు అంటే లెక్కనా, ఉపాధి కూలీల మహిళలకు కనీస హక్కులు కలిపించలేని ప్రభుత్వన్నీ ఇంటికి పంపేద్దాం అంటూ పిలుపు నిచ్చారు..మన ప్రాంతం నకు సీఎం రమేష్ రావడం మన అదృష్టం భారీ మెజారిటీ బాధ్యత అని తెలిపిన చోడవరం అసెంబ్లీ అభ్యర్థి కే.వీ.ఎస్.ఎన్ రాజు అన్నారు,ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఎన్నికలు ప్రచారంలో భాగంగా బుచ్చయ్యపేట మండల పరిధిలోని నున్న రాజాం,ఆర్ భీమవరం, భూపతిపాలెం,దిబ్బిడి, పోలేపల్లి గ్రామల్లలోని తెలుగుదేశం,బీజేపీ,జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి కె ఎస్ ఎన్ రాజు విస్తృతంగా ఎన్నికలు ప్రచారం నిర్వహించారు,ప్రచారంలో పాల్గొన్న చోడవరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి నాగరాజు నాయుడు,గేద్దల సత్యనారాయణ,గోకివాడ కోటేశ్వరరావు,ఉమ్మడి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలు బతుకులు బాగుపడేది కూటమి అభ్యర్థులు గెలుపు తోనే గ్రామీణ ఉపాధి కూలీలతో సి ఎం రమేష్ మాట మంతి

### ..బీజేపీ నాయకులు (ఏపీటి జి)నక్కా.శ్రీనివాస్

(అనకాపల్లి.మే 02,తరణం ప్రతినిధి)అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె వి ఎస్ ఎన్ రాజు,అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ(బీజేపీ) నుండి కూటమి అభ్యర్థి గా సిఎం రమేష్ గెలుపు కోసం ప్రచారంలో దూసుకుపోతున్నారు,ఎన్నికలు ప్రచారంలో భాగంగా చోడవరం నియోజకవర్గం పలు మండలాలలో గవరవరం నకు చెందిన బీజేపీ నాయకులు (ఏపీ %ు% టిజి)నక్కా శ్రీనివాస్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేస్తున్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా గ్రామీణ ఉపాధి కూలీలతో సి ఎం రమేష్ మాట్లాడుతూ నిరుపేదలు బ్రతుకులు బాగుపడేది కూటమి అభ్యర్థులు గెలుపు తోనే అని రాష్ట్రం లోను,కేంద్రం లోను ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడాలని అందుకు మీరు రెండు ఓట్లు కూటమి కే వేయాలని అభ్యర్థించారు,అయన వెంట



స్థానిక నాయకులు బిజెపి,జనసేన టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షాజహాన్ బాషాను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం.

### మాజీ కౌన్సిలర్ రామిశెట్టి ఆంజనేయులు, బొమ్మి శెట్టి పురుషోత్తం.

మదనపల్లె మే 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఉమ్మడి పార్టీల మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా, రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని టీడీపీ సీనియర్ నేత 35వ వార్డు మాజీ కౌన్సిలర్ రామిశెట్టి ఆంజనేయులు, చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం పిలుపు నిచ్చారు. పట్టణంలోని నీరుగట్టువారిపల్లె 35వ వార్డు పరిధిలో గురువారం రామిశెట్టి ఆంజనేయులు, బొమ్మిశెట్టి పురుషోత్తంల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగం గా బంతిపూల వర్షం కురిపించి తమ అభిమాన నాయకుడికి ఘనస్వాగతం పలికారు. పెద్దఎత్తున టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామిశెట్టి ఆంజనేయులు మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి షాజహాన్ బాషాతోనే సాధ్యమన్నారు.గత ఎమ్మెల్యేగా ఎంతో అభివృద్ధి చేసి ప్రజల్లో గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. మరోసారి ఆయన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మదనపల్లె మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అనంతరం చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూ చేనేత కార్మికుల తలరాతలు మారాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలన్నారు.మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి కేవలం షాజహాన్ బాషాతోనే సాధ్యమని ఇంటింటికీ తిరిగి ఎన్నికల కరపత్రాలను పంపిణీ చేశారు. సైకిల్ గుర్తుపై ఓట్లేసి జహాను,కమలం గుర్తుపై ఓటు వేసి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను భారీ మెజార్టీతో



గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి వెంకటరమణా రెడ్డి,మాజీ కౌన్సిలర్లు రత్నయ్య, మోడం సిద్ధప్ప, నాగరాజు, కమలామర్రి కృష్ణ, రాటకొండ శ్రీనివాసులు నాయుడు, డ్యాన్స్ రెడ్డెప్ప, నాయి బ్రాహ్మణ సాధికార సమితి ప్రభాకర్, బెస్త సాధికార నాయకులు ముంబై దుర్గా, రామ్మూర్తి నాయుడు పాల్గొన్నారు.

# జగన్ రాజకీయాల్లో ఉంటే ప్రజల బతుకులు దిగజారుతాయి

### టిడిపి అధినేత చంద్రబాబు

కడప మే 2 (తరణం విలేకరి) జగన్ రాజకీయాల్లో ఉంటే ప్రజల బతుకులు దిగజారుతాయని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు వైఎస్ఆర్ జిల్లా కడపలో నిర్వహించిన ప్రజాగరం సభలో ఆయన ప్రసంగించారు పట్టాదారు పాసుపుస్తకం పై జగన్ బొమ్మ పెట్టారు ప్రజలకు భూములు జగన్ తాత నాన్న ఇచ్చారా ఆస్తి మీద జగన్ ల్యాండ్ గ్రాఫింగ్ యాక్ట్ తీసుకువస్తున్నాడు ఆ చట్టం మొదలైతే మీ భూములు మీవి కావు భూములకు సంబంధించి నకలు పత్రాలు మీకు ఇస్తారు భూమి రికార్డులు మార్చినందు వల్ల చేనేత కార్మికుడి కుటుంబం విషం తాగి ఆత్మచేసుకుంది వైఖాపాకి ఓటు వేస్తే మీ ఊరికి కూడా గొడ్డలి వస్తుంది జాబు రావాలంటే బాబు రావాలి గంజాయి కావాలంటే జగన్ రావాలి గెలుపు మనదే అభివృద్ధి పునాదులు వేసుకుందాం వైకాపా ఎన్నికల మేనిఫెస్టోలో దమ్ముంది అని వర్గాల వారికి న్యాయం చేశాం సంపద సృష్టించి ప్రజలకు పంచడమే మా విధానం అధికారంలోకి వచ్చిన వారంలో జగన్ సిసిఎస్ రద్దు చేస్తామన్నారు పిఆర్సి ఇస్తామన్నారు ఈ హామీలను ఏమయ్యాయి అని చంద్రబాబు ప్రశ్నించారు



# ఎగ్జిక్యూటివ్ ఆఫీస్ టేబుల్, సోఫాసెట్ సరఫరా కొరకు దరఖాస్తుల ఆహ్వానం

### కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి.శ్రీదేవి

కడప, మే 2(తరణం ప్రతినిధి ) కడప జిల్లా కోర్టుతో పాటు జిల్లా 4వ అదనపు కోర్టు కార్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్ ఆఫీస్ టేబుల్, సోఫా సెట్ సరఫరా నిమిత్తం ఆసక్తి గల సరఫరా దారుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఫర్నిచర్ సప్లయ్ రంగంలో అర్హతలు, అనుభవం కలిగిన వారు 2024 మే 10వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు తమ దరఖాస్తుల సీల్డు కొటేషన్లను కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కడప వారి కార్యాలయంలో నేరుగా గానీ ఈ.మెయిల్ : ద్వారా గానీ సమర్పించవలెనని తెలియజేశారు. టెండరు నిర్వహణ ప్రక్రియ నిబంధనలు, షరతులకు లోబడి జరుగుతుందని కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆ ప్రకటనలో తెలిపారు.

djcud@nic.in

# క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ప్రత్యేక దృష్టి

### సిబ్బందికి కార్యాచరణ ప్రణాళికపై దిశానిర్దేశం జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్




ఒంటిమిట్ట మే 2 (తరణం క్రైమ్ రిపోర్టర్) సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులు, సిబ్బంది ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశించారు. గురువారం ఒంటిమిట్ట ఎంపీడివో కార్యాలయంలో కడప అసెంబ్లీ, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం (ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలు) పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ క్రిటికల్(క్లిష్టతర / సమస్యా త్మక) పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదు తో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్, సి.ఐలు, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికులుగా పనిచేస్తున్న ఓటర్లకు మే 13వ తారీకు వేతనముతో కూడిన సెలవు.

### జిల్లాలోని ప్రైవేట్ సంస్థలకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్.....

అన్నమయ్య మే 2(తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు – 2024 కు సంబంధించి లోక్ సభ , శాసనసభ లకు ఈనెల 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో.. అన్నమయ్య జిల్లాలో ప్రైవేట్ సంస్థలలో కార్మికులుగా పనిచేస్తున్న ఓటర్లకు వేతనముతో కూడిన సెలవు ఇవ్వాలని అన్నమయ్య జిల్లాలోని ప్రైవేట్ సంస్థలకు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం – 1951 సెక్షన్ 135(బి) ప్రకారం కార్మికులకు ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టుగా ఆయన తెలిపారు. మన రాష్ట్రంలో మే 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, ప్రైవేటు సంస్థలలో పనిచేస్తున్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఆ ఆదేశాలలో పేర్కొన్నారు.

# వైసిపి తీర్థం పుచ్చుకున్న టిడిపి నాయకులు.




కమలాపురం, మే 2(తరణం విలేఖరి)వల్లూరు మం, అంబవ రం గ్రామంలో దాదాపు 30 కుటుంబాలు టిడిపి నుంచి వైసీపీ లో చేరాయి వారంద రికీ పార్టీ కండువాకప్పి రవీంద్రనాథ్ రెడ్డి,ఆర్టీసీ ఛైర్మెన్ మల్లికార్జున రెడ్డి, పరిశ్రమల శాఖ సలహదారు రాజోలి వీరారెడ్డి లు సాధారం గా ఆహ్వానించారు.ప్రభుత్వ పథకాల పట్ల అకర్షితులై, మళ్లీ వైఎస్ జగన్ ను సిఎం చెయ్యడమే లక్ష్యంగా పార్టీలో చేరడం శుభపరిణామని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు.అర్టీసీ ఛైర్మెన్ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూజగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలే రాష్ట్రంలో వైసిపి అభ్యర్థులను గెలిపిస్తాయని తెలిపారు.

# మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు వైసీపీలో చేరిక

**మినీ లారి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా**
**,అన్నమయ్య జిల్లా వైసిపి విభాగం మైనార్టీ అధ్యక్షులు**
**బేపారి మహమ్మద్ ఖాన్**
**బడుగు బలహీన వర్గాలు బాగుపడాలంటే**
**వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యం**
**జిల్లా మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్**



అన్నమయ్య మే 2( తరణం బ్యూరో) రాయచోటి నియోజకవర్గంలో తాన వద్ద ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, కౌన్సిలర్ల సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు.... ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలలో లబ్ధి పొందడానికి చంద్రబాబు నాయుడు సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టడం చంద్రబాబు నాయుడు నైజం అని, చంద్రబాబు నాయుడు తన స్వార్ధ రాజకీయాల కోసం మదనపల్లిలో ఏర్పాటుచేసిన సభలో మదనపల్లి జిల్లా కేంద్రం చేస్తానని, అలాగే రాజంపేటలో ఏర్పాటు చేసిన సభలో రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తానని అన్నారని జిల్లా కేంద్రంగా ఎంతో అభివృద్ధి చెందిన రాయచోటి పరిస్థితి ఏమిటని? శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. చెప్పిన మాట ఇచ్చిన హామీని ఎన్ని కష్టాలు ఉన్న నెరవేర్చిన ఘనత కేవలం జగన్మోహన్ రెడ్డి కి మాత్రమే దక్కుతుందని తెలియపరుస్తూ కరోనా సాకుతో కారణాలు చెప్పకుండా ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించిన గొప్ప మనసున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. పాదయాత్రలో వాహనదారుల సమస్యలు ప్రత్యక్షంగా చూశారు కాబట్టే వాహన మిత్ర పథకం ద్వారా వారికి భరోసా కల్పించారన్నారు. ఈ సందర్భంగా మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు వారికి కొన్ని సమస్యలు విన్నవించుకున్నారని కచ్చితంగా వాటిని ఉన్నతాధికారులతో చర్చించి సమస్య పరిష్కార దిశగా అడుగులు వేస్తానని వారికి హామీ ఇచ్చారు. పేద ప్రజల అభివృద్ధి కోసం అవినీతికి తావులేకుండా మంచిగా, నిష్పక్షపాతంగా ఎప్పుడు మీకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజార్టీతో వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు... ఈ కార్యక్రమంలో ఆనరబుల్ ప్రెసిడెంట్ బేపారి మహమ్మద్ ఖాన్,అధ్యక్షులు రిజ్వాన్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ జాఫరుల్లా, కార్యదర్శి 1 ఎస్ఎండి సయ్యద్, కార్యదర్శి 2 సయ్యద్ దస్తగిరి,ట్రెజరర్ జక్రియ ( గోరా ).లిసభ్యులు:-లిముబారక్,ఖాదర్,అల్లా బకాష్,అహమ్మద్ అలీ, సిరాజ్,మెహబూబ్ భాష,ఖాదర్ భాష,అఫ్రోజ్, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు....

# అధికారుల పర్యవేక్షణ లోపం

- దున్నపోతుల వలె మేపుతున్న
మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- ప్రజాధనం నెల వచ్చేసరి కి జీతాలు ఇస్తుంది
ఇది ఎంతవరకు న్యాయం
-ప్రజలారా మీరే ఆలోచన చెయ్యండి.
-డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్.




హైదరాబాద్ మే 0 2 (తరణం బ్యూరో) అధికారుల పర్యవేక్షణ లోపం ఈ మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతుల వలె మేపుతూ మన ప్రజాధనం నెల వచ్చేసరి కి జీతాలు ఇస్తుంది ఇది ఎంతవరకు న్యాయం మీరే ఆలోచన చెయ్యండి అని డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్ ప్రశ్నించారు.ప్రజలారా వినియోగదారులకు సంబంధించి ప్రతి ప్రైవేట్ సంస్థల లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంబంధిత శాఖ వారు అన్ని శాఖల వారు తరచు తనిఖీలు చేపడుతున్నారా? ప్రభుత్వ నిబంధనలు అనుసరించి అన్ని ప్రైవేట్ విద్య కళాశాలలో శాఖల వారీగా వసతులు సంబంధిత శాఖల వారి అనుమతులు పర్మిషన్ లు ఉన్నాయా అని ప్రశ్నించారు . ప్రజలారా గమనించండి, దేశం కోసం అవినీతి అంతం కోసం చేయి చేయి కలపండి. స్థానిక అవినీతిప్రజాప్రతినిధుల అవినీతి పరుల అక్రమ సంపాదనలు ఐటీ అధికారులకు ఆదాయ పన్ను శాఖ అధికారులకు ఏ.సీ.బీ, స్పెషల్ సి.బి.ఐ, సి.ఐ.డి కి,తెలియజేయండి. నీతి నిజాయితీ గల అధికారులు ముందుగా రెవిన్యూ అవినీతి లంచగొండి అవినీతి వ్యభిచారులను వదలొద్దు వాళ్ల తాలూకా బినామీ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ బ్యాంకింగ్ ఫైనాన్స్ ఇతర ఇతర బిజినెస్ లో ఉన్న అన్ రిజిస్ట్రేషన్ ప్రాపర్టీ తో ఉన్న బినామీలను వదలొద్దు నిరుద్యోగ యువ యువతీ యువకల్లారా మేధావులు మీ చేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ కి పని చెప్పండి. అవినీతి అంతం వైపు అడుగులు వేయండి .

# రాయచోటి లో ప్రజాగళం గ్రాండ్ సక్సెస్

**-ఈ ముఖ్యమంత్రి జగన్ వల్ల రాష్ట్రం**
**గంజాయ్ మైయిమైంది**
**-ప్రజలకు యిచ్చిన హామీలను నెరవేర్చకుండా**
**ఓట్లు అడిగే హక్కు జగన్ కు లేదు**
**-ప్రజాగలంసభలో మాజీ ముఖ్యమంత్రి**
**నారా చంద్రబాబు నాయుడు**



అన్నమయ్య మే 2( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోగురువారం నిర్వహించిన ప్రజాగలం గ్రాండ్ సక్సెస్ అయింధి.ప్రజాగలంసభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాయచోటిప్రాంత కరువు నివారణ చర్యలు చేపట్టకుండా రైతులను నిలువునా మోసం చేసిన ఘనుడు ఈ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు.టిడిపి అధికారంలోకి రాగానే మైనారిటీ కార్పొరేషన్ ద్వారా వడ్డీ లేని ఋణం ఐదులక్షల రూపాయలు అందిస్తామని తెలియజేశారు .-బి సీ ల అభివృద్ధికి లక్ష యాభైవేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామన్నారు.ప్రస్తుత రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అండర్ డ్రైనేజి పేరుతో 30 కోట్లు దొబ్బెశాడు.అదేవిధంగా-రాయచోటి రింగురోడ్డు చుట్టూ విలువైన భూములను శ్రీకాంత్ రెడ్డి కబ్జాచేసి 200 కోట్లు వెనకేసుకున్నాడన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి నె ఉంటుంది. వైసిపి వాళ్ళ అపద్దాల మాటలు నమ్మొద్దన్నారు.రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాసేవ చేయడానికి వెనుకాడ బోరున్నారు.ఈ కార్యక్రమం లో అన్నమయ్యజిల్లా వ్యాప్తంగా టిడిపినాయకులు, కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

# 715 ఫిర్యాదులకు పరిష్కారం

**-కడప జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్**
**సెంటర్ డైలీ రిపోర్ట్..!**



-కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు... 720 ఫిర్యాదులకు 715 పరిష్కారం, రూ.3,93,16,825 ల నగదు, రూ.7,70,88,156 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుకడప, మే 02 ( తరణం బ్యూరో)జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 720 ఫిర్యాదులు అందగా.. 715 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోందని అందులో భాగంగా.. 02-05-2024 (గురువారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది అని అన్నారు . మొత్తం 720 ఫిర్యాదులు అందగా.. 715 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని 5 ప్రోగ్రెస్ లో ఉన్నాయని అన్నారు. సి.విజిల్ ద్వారా మొత్తం 453 కేసులు నమోదు కాగా అందులో 283 నిజనిర్ధారణ కాగా, 170 నిరాధారమైనవిగా గుర్తించడం మైనదని అన్నారు. ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (02-05-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.3,93,16,825 ల మేర నగదు, రూ.7,70,88,156 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 1,218 ఎఫ్.ఐ.ఆర్. కేసులు నమోదు చేయడం జరిగింది అని అన్నారు.

# పకడ్బందీగా హోం ఓటింగ్ ప్రక్రియ

**-మే 3వ తేదిన హోమ్ ఓటింగ్ నిర్వహించాలి**
**-జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్**






రాయచోటి, మే 2 (తరణం బ్యూరో)జిల్లాలో హోం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సంబధిత అధికారులకు సూచించారు.బుధవారం కలక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పోలింగ్ నిర్వహనపై అర్ ఓలు, నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మే 3వ తేది నుండి హోమ్ ఓటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ట్రంకు బాక్సులు తదితర మెటీరియల్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. హోమ్ ఓటింగ్ ఇన్వాల్యుడ్ అవ్వడానికి వీలులేదని హోమ్ ఓటింగ్ ప్రక్రియ అత్యంత పకడ్బందీగా జరగాలన్నారు. హోమ్ ఓటింగ్ ఓటర్ మాత్రమే ఓటు వేయాలని ఇతరులు ఎవరు చేయి పట్టుకొని ఓటు వేయించరాదన్నారు. హోమ్ ఓటింగ్ కార్యక్రమానికి సంబంధించి వీడియోగ్రఫీ తప్పకుండా చేయించాలన్నారు. సెక్టార్ అధికారులు జిపిఎస్ ట్రాక్ ఉన్న వాహనాలను మాత్రమే ఉపయోగించాలన్నారు.విభిన్న ప్రతిభావంతులు, 85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లకు ఇంటి వద్దనే ఓటు వేసే హక్కును ఎన్నికల కమిషన్ కల్పించిందని ఈ నేపథ్యంలో హోం ఓటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తిచేసేందుకు నియమించిన సిబ్బంది ఈసీ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఓటింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల పంపిణీ కార్యక్రమం పెండింగ్ లేకుండా చూడాలని ఒక్కరికి కూడా పోస్టల్ బ్యాలెట్ అందలేదనే సమస్య రాకూడదన్నారు.ఎన్నికల కోడ్ ను దృష్టిలో ఉంచుకొని సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎంసిసి నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు జారీ చేసే నిబంధనలను చక్కగా అవగాహన చేసుకుని నిర్దేశిత సమయంలోనే పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎంసిసి వైలేషన్స్ జరిగినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో మాక్ పోల్ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా అభ్యర్థుల సమక్షంలో నిర్వహించాలన్నారు. మాక్ పోల్ నిర్వహించే సమయంలో ఇతరులను లోపలికి అనుమతించరాదన్నారు. సిబ్బంది మొత్తం గుర్తింపు కార్డులు ధరించి మాక్ పోల్ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. మే 13వ తేదీన జరిగే పోలింగ్ సందర్భంగా అన్ని ముందస్తు ఏర్పాట్లు జాగ్రత్తగా చేసుకోవాలని పోలింగ్ సమయంలో సిబ్బంది ఎటువంటి ఒత్తిడిలకు గురికాకుండా ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ సాగేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డీవోలు, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.